

" చాలా సమస్యలు మౌనంతో పరిష్కారం అవుతాయి. కానీ, మనం మాటలతో ఆ అవకాశాన్ని చేజార్చుకుంటాం "

- మహాత్మా గాంధీ

Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్

IRS PUBLICATIONS

irspublications12@gmail.com

సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 56 | మంగళవారం 22 జూలై 2025 | పేజీలు : 8 | వెల రూ.6.50

Circulated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


# పాఠశాలపై కూలిన యుద్ధ విమానం

- 19 మంది మృతి, 70 మందికి గాయాలు
- కూలింది చైనా తయారీ విమానం!
- 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ మృతి
- కొనసాగుతున్న సహాయక చర్యలు



ఢాకా– సూర్య వాస్తవం, జూలై 21

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని ఉత్తర ప్రాంతంలో ఉన్న మైల్‌స్టోన్ స్కూల్ అండ్ కాలేజ్ ప్రాంగణంలో సోమవారం ఓ యుద్ధ విమానం కూలిన ఘటనలో మృతుల సంఖ్య 19కి పెరిగింది. మృతుల్లో 16 మంది విద్యార్థులు, ఇద్దరు టీచర్లు, ఒక పైలెట్ ఉన్నారు. ఈ మధ్యాహ్నం జరిగిన ఈ ప్రమాదంలో, గాయపడిన వారి సంఖ్య ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయిన విమానం ఎఫ్–7బీజీఐ రకానికి చెందినది. ఇది చైనా జె–7 యుద్ధ విమానానికి అధునాతన వెర్షన్.

- మిగతా 2లో..



## సాయం చేసేందుకు సిద్ధం

- బంగ్లాదేశ్ విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ
- ఢాకాలో కూలిన శిక్షణ యుద్ధ విమానం
- పాఠశాలపై పడి పైలట్, విద్యార్థులు సహా 19 మంది మృతి
- ఈ ప్రమాదం తనను కలిచివేసిందన్న మోదీ

2లో

# 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులే మన టార్గెట్



- 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సమీక్ష
- అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం
- ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం

అమరావతి – సూర్య వాస్తవం, జూలై 21

ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో, ఎలక్ట్రానిక్ పరికరాల ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నూతనంగా రూపొందించిన 'ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ 4.0'పై సోమవారం నాడు సచివాలయంలో సమీక్ష నిర్వహించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాయలసీమలోని శ్రీసిటీ, హిందూపూర్, కొప్పర్తి వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని, ఈ ప్రాంతాలకు పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. 2025–30 మధ్య ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు సంబంధించిన 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని ఆయన నిర్దేశించారు.

**'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరేలా నూతన పాలసీ**

అధికారులు వివరించిన వివరాల ప్రకారం, దేశీయంగా ఎలక్ట్రానిక్స్ పరికరాల దిగుమతులు తగ్గించి, ఉత్పత్తిని పెంచడం, ఎగుమతులను ప్రోత్సహించడమే లక్ష్యంగా నూతన విధానానికి రూపకల్పన చేశారు. గత ఏడాది దేశంలో 70 బిలియన్ డాలర్ల విలువైన ఎలక్ట్రానిక్ సర్క్యూట్ బోర్డులు దిగుమతి అయ్యాయని, ఈ రంగంలో భారీ డిమాండ్ ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల రంగంలో 'ఆత్మ నిర్భర్' మరియు 'మేడ్ ఇన్ ఇండియా' లక్ష్యాలు నెరవేరాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి డిమాండ్‌ను తీర్చేందుకు వీలుగా ఏపీలో భారీస్థాయిలో ఎలక్ట్రానిక్స్ పరికరాలు ఉత్పత్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని, ఉత్పత్తి చేసిన పరికరాలకు బ్రాండ్‌ను సృష్టించడం కీలకమని ఆయన అన్నారు. ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పాలసీ విస్తృత ఉత్పత్తికి ఆస్కారం ఇచ్చేలా చూడాలని, పరిశ్రమల ఏర్పాటుతో పాటు ఉత్పత్తికి అనువైన ఎకో సిస్టంను కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

- మిగతా 2లో..



## 'వివేకా' హత్య కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా?

- సిబిఐ అభిప్రాయాన్ని కోరిన సుప్రీంకోర్టు

2లో

## ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా

- రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపిన జగదీప్ ధన్‌ఖడ్
- ఆరోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్టు వెల్లడి
- తక్షణమే అమల్లోకి రాజీనామా


న్యూఢిల్లీ– సూర్య వాస్తవం, జూలై 21



భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్య రీతిలో తన పదవికి రాజీనామా చేశారు. ఆరోగ్య కారణాలను చూపుతూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించిన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఎ) ప్రకారం ఈ రాజీనామా తక్షణమే అమలులోకి వస్తుంది. ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత

## 2030 నాటికి గ్రీన్ హైడ్రోజన్‌వ్యాలీగా అమరావతి

- డిక్లరేషన్‌ను విడుదల చేసిన సీఎం చంద్రబాబు
- రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం
- గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పడమే డిక్లరేషన్ ఉద్దేశం




అమరావతి – సూర్య వాస్తవం, జూలై 21

గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ–అమరావతి డిక్లరేషన్‌ను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో చీఫ్ సెక్రటరీ విజయానంద్, నెడ్ క్యాప్ ఎండీ కమలాకర్ బాబు సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. 2030 నాటికి అమరావతిని గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు అవసరమైన కార్యాచరణ ప్రకటిస్తూ డిక్లరేషన్‌ను రూపొందించారు. రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనుకూల పరిస్థితులు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి దేశంలోనే అతిపెద్ద ఎకో సిస్టంను రాష్ట్రంలో నెలకొల్పడమే ఈ డిక్లరేషన్ ఉద్దేశమని

- మిగతా 2లో..



## సభలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

- పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో రాహుల్ గాంధీ ధ్వజం
- ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారన్న రాహుల్
- ఎన్డీయే ప్రభుత్వం వారికి అనుకూలమైన విధానాలను సృష్టించుకుంటోందని మండిపాటు

2లో




## మహిళలకు 'జీరో టికెట్'

- ఆగస్టు 15 నుండి ఇవ్వండి
- రాయితీ వివరాలను ముద్రించండి
- ఆర్‌టిసి ఉచిత బస్సు పథకంపై సమీక్షలో సిఎం ఆదేశం

అమరావతి – సూర్య వాస్తవం, జూలై 21

ఆగస్టు 15 నుండి మహిళలకు 'జీరో ఫేర్ టికెట్' ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం పై సోమవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎక్కడి నుండి ఎక్కడకు ప్రయాణం చేస్తున్నారు? ఉచిత ప్రయాణంతో మహిళలకు ఎంత మేర ఆదా అయ్యింది? రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీకి సంబంధించిన పూర్తి వివరాలను టికెట్‌పై ముద్రిం చాలని చెప్పారు. ఈ పథకం అమలు కారణంగా వివిధ రాష్ట్ర ప్రభుత్వాలపై పడిన భారం, రాష్ట్రంలో అయ్యే ఖర్చు తదితర అంశాలను చర్చించారు. ఎట్టి పరిస్థితుల్లోరూ ఆగస్టు 15 నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో

- మిగతా 2లో..


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## చట్టపరిధిలోనే మిథున్‌రెడ్డి అరెస్టు

- నేరాల నియంత్రణకు రాష్ట్ర వ్యాప్తంగా సిసి కెమెరాల ఏర్పాటు
- మంత్రి అనిత



2లో

## ఏపీలో భారీ వర్షాలు...

- అప్రమత్తంగా ఉండాలన్న ఏపీఎస్డీఎంఏ
- కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం
- ఏపీకి మరో నాలుగు రోజుల పాటు వర్షాలు
- ఈ నెల 24న బంగాళాఖాతంలో అల్పపీడనం



2లో

# పాఠశాలపై కూలిన యుద్ధ విమానం

(మొదటిపేజీ తరువాయి)

బంగ్లాదేశ్ వాయుసేన వద్ద ఉన్న 16 విమానాల్లో ఇది ఒకటి. స్థానిక నివేదికల ప్రకారం, ఎఫ్-7బీజీఐ విమానం సాధారణ శిక్షణ విధుల్లో ఉండగా ఈ ప్రమాదం జరిగింది.

టీవీ ఫుటేజ్, ఆన్‌లైన్‌లో షేర్ చేయబడిన వీడియోలలో ప్రమాద స్థలం వద్ద మంటలు, పొగ దట్టంగా వెలువడుతూ కనిపించాయి. అత్యవసర సిబ్బంది మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. ఓ వీడియోలో శిథిలాల కింద కూరుకుపోయిన విమాన ఇంజిన్ దృశ్యం భీతావహంగా ఉంది. దూరం నుంచి తీసిన మరో వీడియోలో మండుతున్న శిథిలాల వద్దకు ప్రజలు గుమిగూడటం, ఒక అంతస్తు పాఠశాల భవనం మంటల్లో కాలిపోవడం కనిపించింది మరో వీడియోలో, గాయపడిన ఓ వ్యక్తి మసి, శిథిలాల మధ్య నుంచి చిరిగిన దుస్తులతో అక్కడి నుండి దూరంగా వెళుతూ కనిపించాడు.

# సాయం చేసేందుకు సిద్ధం

**- బంగ్లాదేశ్ విమాన ప్రమాదంపై ప్రధాని మోదీ**

**- ఢాకాలో కూలిన శిక్షణ యుద్ధ విమానం**

**- పాఠశాలపై పడి పైలట్, విద్యార్థులు సహా 19 మంది మృతి**

**- ఈ ప్రమాదం తనను కలిచివేసిందన్న మోదీ**

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూలై 21 :** బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్‌కు భారత్ అండగా ఉంటుందని, సహాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా తెలిపారు. విమాన ప్రమాద వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యానని, మృతుల్లో చాలామంది విద్యార్థులు ఉన్నారని తెలిసి బాధ కలిగిందని పేర్కొన్నారు. ఈ దుర్ఘటన తనను ఎంతగానో కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బంగ్లాదేశ్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన శిక్షణ యుద్ధ విమానం ఢాకా సమీపంలోని పాఠశాలపై కూలిపోయిన ఘటనలో పైలట్‌తో పాటు 16 మంది విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులు మరణించిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో 100 మందికి పైగా గాయపడ్డారు.

## 'వివేకా' హత్య కేసులో తదుపరి దర్యాప్తు అవసరమా?

**- సిబిఐ అభిప్రాయాన్ని కోరిన సుప్రీంకోర్టు**

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూలై 21:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో మూడు అంశాలపై సిబిఐ అభిప్రాయాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం కోరింది. సిబిఐ అభిప్రాయం చెప్పిన తరువాతనే ఎంపి అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై విచారణ చేపడతామని ధర్మాసనం పేర్కొంది. 'వివేకా హత్య కేసులో ఇంకా తదుపరి దర్యాప్తు అవసరమని సిబిఐ భావిస్తుందా? లేదా? కోర్టుకు చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం కడప సెషన్స్ కోర్టులో దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టుపై కూడా సిబిఐ అభిప్రాయాన్ని తెలపాలి. వివేకా హత్య కేసు ట్రయల్, తదుపరి దర్యాప్తు ఏకకాలంలో కొనసాగించే అవకాశం ఉందా? అని కూడా సిబిఐ అభిప్రాయాన్ని స్పష్టం చేయాలి' అని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు పలువురు నిందితులకు తెలంగాణ హైకోర్టు గతంలో బెయిల్ మంజూరు చేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సిబిఐ, వివేకా కుమార్తె సునీత నర్రెడ్డి సుప్రీంలో సవాలు చేశారు. ఈ పిటిషన్లను సోమవారం జస్టిస్ ఎంఎం సుందరేష్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. వైఎస్ అవినాష్ రెడ్డితో పాటు బెయిల్‌పై ఉన్న మిగతా నిందితులంతా సాక్షులను ప్రభావితం చేస్తున్నారని సునీత తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. సిబిఐ అధికారి రామ్‌సింగ్, సునీత దంపతులపై దాఖలైన కేసులో రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టును పరిగణనలోకి తీసుకోవాలని సిద్ధార్థ లూథ్రా కోరారు. వైఎస్ అవినాష్ రెడ్డి ఆదేశాల మేరకే రామ్‌సింగ్, సునీత దంపతులపై కేసు నమోదు చేసినట్లు క్లోజర్ రిపోర్టులో ఉందని, అవినాష్ రెడ్డి బెయిల్ రద్దు చేయాలని ఆయన కోరారు.

## సభలో మాట్లాడేందుకు అవకాశం ఇవ్వడం లేదు

**- పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో రాహుల్ గాంధీ ధ్వజం**

**- ప్రతిపక్షాల హక్కులను కాలరాస్తున్నారన్న రాహుల్**

**- ఎన్డీయే ప్రభుత్వం వారికి అనుకూలమైన విధానాలను సృష్టించుకుంటోందని మండిపాటు**

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం, జూలై 21:** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేతనైన తనకు సభలో మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని ఆయన మండిపడ్డారు. సభలో అధికార పక్ష సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వంలోని మంత్రులకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చి... తనకు మాత్రం తమ అభిప్రాయాలను తెలియజేసే అవకాశం ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేతగా మాట్లాడే హక్కు తనకు ఉన్నప్పటికీ... మాట్లాడేందుకు తనకు అవకాశం ఇవ్వకపోవడం ప్రతిపక్షాల హక్కులను కాలరాయడమేనని రాహుల్ అన్నారు. లోక్ సభలో చర్చ ప్రారంభమైన వెంటనే ప్రధాని మోదీ వెళ్లిపోయారని తెలిపారు. ఎన్డీయే ప్రభుత్వం అన్ని విషయల్లో వారికి అనుకూలమైన కొత్త విధానాలను సృష్టించుకుంటోందని విమర్శించారు. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు ఈరోజు ప్రారంభమయ్యాయి. ఆపరేషన్ సిందూర్ తో పాటు, పలు అంశాలపై చర్చకు పట్టుబడుతూ లోక్ సభలో విపక్ష పార్టీల సభ్యులు ఆందోళనకు దిగారు. విపక్ష పార్టీలు ఆందోళనను విరమించాలని లోక్ సభ స్పీకర్ పలుమార్లు విన్నవించినప్పటికీ వారు పట్టించుకోలేదు. దీంతో, స్పీకర్ సభను కాసేపు వాయిదా వేశారు.

## 2030 నాటికి గ్రీన్ హైడ్రోజన్‌వ్యాలీగా అమరావతి

(మొదటిపేజీ తరువాయి)


స్పష్టం చేశారు. ఇక, ఇటీవల అమరావతిలో గ్రీన్ హైడ్రోజన్‌పై రెండు రోజుల పాటు జరిగిన సమ్మిట్‌లో గ్రీన్ హైడ్రోజన్ కంపెనీల సీఈఓలు, ఎండీలు, సీఓఓలు, ఇండస్ట్రీ నిపుణులు పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సమ్మిట్‌లో రెండు రోజుల పాటు చర్చించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం తాజా డిక్లరేషన్‌ను ప్రకటించింది.

### జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్

# బోయ రామాంజనేయులు ఎట్టకేలకు రిలీవ్

**- సచివాలయ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసినట్లు ఆరోపణలు**

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 21:** జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి(డీ.టీ.డబ్ల్యూ.ఓ) బోయ రామాంజనేయులు ఎట్టకేలకు రిలీవ్ అయ్యారు.సచివాలయ ఉద్యోగుల బదిలీల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడి.. సచివాలయ ఉద్యోగులకు తీవ్ర అన్యాయం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనపై బాధిత ఉద్యోగులు హై కోర్టును కూడా ఆశ్రయించిన సంగతి తెలిసిందే.బదిలీలకు ముందే రామాంజినేయులపై ప్రభుత్వం బదిలీ వేటు వేసిన సంగతి తెలిసిందే. అయితే రిలీవ్ కాకుండా జిల్లాకు చెందిన ఒకరిద్దరు ముఖ్యులతో మాట్లాడుకొని కొనసాగారు. బదిలీల్లో భారీగా అక్రమాలకు పాల్పడ్డారు.సచివాలయ ఉద్యోగుల ఆగ్రహానికి గురైనా..అధికార పార్టీ నేతలతో మాటలు పడ్డా..ఆయన ఏమనుకున్నారో అదే చేసేసారు.ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన.. అధికార పార్టీ నేతల సిఫార్సులను తుంగలో తొక్కారు. ప్రతిపక్ష నేత తరహాలో కక్ష పూరితంగా వ్యవహరించారు. దీంతో అధికార పార్టీ నేతలు ప్రతిష్ఠగా తీసుకున్నారు. రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పారు. రామాంజ నేయులు రిలీవ్ అయ్యేలా ఒత్తిడి తెచ్చారు.ఇన్నాళ్ళూ సొంత జిల్లాలో ఉద్యోగం వెలగబెట్టిన రామాంజనే యులు ఎట్టకేలకు జిల్లా సరిహద్దులు దాటక తప్పలేదు.ఆయన రిలీవ్ అయినట్లు తెలుసుకొని సచివాలయ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసింది.




### 100 బిలియన్ డాలర్ల

# పెట్టుబడులే మన టార్గెట్

(మొదటిపేజీ తరువాయి)

బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో భూమి లభ్యత కొరత తీవ్రంగా ఉన్నందున, ఏపీలో ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్స్ పరిశ్రమలు స్థాపించేందుకు అనుకూల ప్రాంతాలు ఉన్నాయని, ఇది రాష్ట్రానికి సానుకూల అంశమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తిరుపతి సమీపంలోని శ్రీసిటీ, కర్నూలు సమీపంలో ఓర్వకల్లు, కొప్పర్తి, హిందూపూర్ వంటి ప్రాంతాలు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల ఏర్పాటుకు అనువుగా ఉన్నాయని ఆయన పునరుద్ఘాటించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు కూడా చర్యలు తీసుకోవాలని, ప్రతీ ఇంటికీ ఓ పారిశ్రామికవేత్త ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు.

**ఐటీ కంపెనీలకు మూడు రీజియన్లు అనుకూలం**

ఇక ఐటీ రంగం విషయానికి వస్తే, విశాఖ, అమరావతి, తిరుపతి నగరాల్లో ఐటీ కంపెనీల ఏర్పాటుకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ ప్రాంతాల్లో 500 ఐటీ కంపెనీలకు కేటాయించడం ద్వారా ఒకేసారి ఎక్కువ మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. విశాఖలో ఐటీ, ఐటీఈఎస్ సంస్థలతో పాటు లేపాక్షి నుంచి ఓర్వకల్లు వరకూ మాన్యుఫ్యాక్చరింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేయవచ్చని తెలిపారు. ఈ ప్రాంతాల్లో కో-వర్కింగ్ స్పేస్‌లను కూడా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. విశాఖ, విజయవాడలతో పాటు రాష్ట్రంలోని మిగతా నగరాల్లోనూ ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చూడాలని సీఎం అధికారులకు సూచించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కోసం నైపుణ్యం పోర్టల్‌తో ఇతర పోర్టల్స్‌ను కూడా ఇంటిగ్రేట్ చేయాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టుగా యువతకు నైపుణ్యాలను పెంచాల్సి ఉందన్నారు. అలాగే, విద్యా రంగంలోనూ కొత్త పాఠ్యాంశాలను జోడించాలని సీఎం సూచించారు. తద్వారా రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు లభ్యం అయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. నాలెడ్జ్ ఎకానమీలో ఏపీ నంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు.

### ఉపరాష్ట్రపతి పదవికి

## జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వడానికి మరియు వైద్య సలహాను పాటించడానికి తాను తక్షణమే రాజీనామా చేస్తున్నట్లు జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామా లేఖలో వెల్లడించారు. స్థిరమైన మద్దతు మరియు సహకారం అందించారంటూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మంత్రివర్గ సభ్యులకు వారి అమూల్యమైన సహకారం మరియు మద్దతు పట్ల ధన్‌ఖడ్ ధన్యవాదాలు తెలిపారు. తన పదవీ కాలంలో చాలా నేర్చుకున్నానని, పార్లమెంటు సభ్యుల నుంచి తనకు లభించిన ఆప్యాయత, నమ్మకం మరియు ప్రేమను ఎప్పటికీ గుర్తుంచుకుంటానని ఆయన అన్నారు. తన పదవీ కాలంలో భారతదేశ ఆర్థిక పురోగతి, అభివృద్ధిని చూసినందుకు ధన్‌ఖడ్ గర్వంగా ఉన్నట్లు పేర్కొన్నారు. "భారత్ ప్రపంచ ఖ్యాతి, అద్భుతమైన విజయాలతో నేను గర్వపడుతున్నాను. దేశం ఉజ్వల భవిష్యత్తుపై నాకు గట్టి నమ్మకం ఉంది" అని ఆయన తన వీడ్కోలు సందేశంలో తెలిపారు. జగదీప్ ధన్‌ఖడ్ 2022 ఆగస్టు 11 నుంచి భారత ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు అందుకున్నారు. రాజ్యసభ ఛైర్మన్‌గా సేవలు అందించారు. అంతకుముందు, ఆయన 2019 నుంచి 2022 వరకు పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా కూడా పనిచేశారు. తన రాజీనామాకు ముందు, ఆయన పార్లమెంటు వర్షాకాల సమావేశాలను రాజ్యసభ ఛైర్మన్‌గా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా, రాజకీయ విభేదాలను పక్కనపెట్టి, ఆరోగ్యకరమైన చర్చలు జరపాలని ఆయన రాజకీయ పక్షాలను కోరారు.

## హైదరాబాద్‌కు ముద్రగడ తరలింపు

**- నిలకడగా ఆరోగ్యం**

**ప్రత్తిపాడు - సూర్య వాస్తవం, జూలై 21:** మెరుగైన వైద్యం కోసం కాపు ఉద్యమ నేత, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంను అంబులెన్స్‌లో హైదరాబాద్‌కు తరలించారు. నాలుగు రోజుల నుంచి ఆయన కాకినాడలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు సూచించడంతో ఆయనను హైదరాబాద్‌కు తరలించేందుకు కుటుంబసభ్యులు సన్నద్ధమయ్యారు. ఈ క్రమంలో తనను ఒకసారి ఇంటికి తీసుకెళ్లాలని ముద్రగడ కోరడంతో ఆయన్ని కిర్లంపూడిలో స్వగృహానికి తరలించారు.

### మహిళలకు

# 'జీరో టికెట్'

(మొదటిపేజీ తరువాయి)

ఉందని, దానిని దృష్టిలో ఉంచుకుని పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ఉచిత బస్సు ప్రయాణ పథకానికి సంబంధించి సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేయాలని చెప్పారు. ఈపథకం అమలు కారణంగా ఆర్‌టిసికి భారం కాకుండా ఇతర ఆదాయ మార్గాలను పెంపొం దించుకోవాలని, నిర్వహణ వ్యయాన్ని తగ్గించు కోవాలని చెప్పారు. లాభాల ఆర్జనకు ఎలాంటి మార్గాలున్నాయి? ఎటువంటి విధానాలు తీసుకు రావాలి?అనే అంశంపై ఒక కార్యాచరణ రూపొందించాలన్నారు.

**ఇక నుండి ఏసి ఎలక్ట్రానిక్ బస్సులే ..**

ఇకపై ఏసి ఎలక్ట్రానిక్ బస్సులు మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు సిఎం నిర్దేశించారు. ప్రస్తుతం ఉన్న వాటిని ఎలక్ట్రికల్ బస్సులు గా మారిస్తే నిర్వహణా వ్యయం తగ్గుతుందని అందుకు అవసరమయ్యే విద్యుత్తును సొంతంగా ఉత్పత్తి చేసుకోవాలని సిఎం సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్‌టిసి డిపోల్లోనూ చార్జింగ్‌స్టేషన్లు ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని చెప్పారు.

# మిథున్‌రెడ్డి అరెస్టు

**- నేరాల నియంత్రణకు రాష్ట్ర వ్యాప్తంగా సిసి కెమెరాల ఏర్పాటు - మంత్రి అనిత**

**మడకశిర - సూర్య వాస్తవం, జూలై 21**

చట్ట పరిధిలోనే వైసిపి ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అరెస్టు జరిగిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి తెలిపారు. నేరాల నియంత్రణకు రాష్ట్ర వ్యాప్తంగా లక్ష సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో ఎమ్మెల్యే ఎంఎస్.రాజు క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఏ ఒక్కరిపైనా తప్పుడు కేసులు పెట్టలేదని, తప్పు చేసిన వారిపైనే కేసులు పెడుతున్నామని చెప్పారు. మిథున్‌రెడ్డి అరెస్ట్ అక్రమమా, సక్రమమా అనేది కోర్టు తేలుస్తుందన్నారు. ఆధారాలు ఉంటేనే ఎవరినైనా అరెస్టు చేస్తారని తెలిపారు. ఏమైనా ఉంటే కోర్టులో తేల్చుకోవాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం మాదిరిగా తాము కక్ష సాధింపులకు పాల్పడడం లేదని చెప్పారు. రాజకీయ ముసుగులో ఉన్న నేరస్తుడు మాజీ సిఎం, వైసిపి అధినేత వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాష్ట్రంలో గంజాయి సాగు పూర్తిగా తగ్గిందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుతం మూడు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లు పనిచేస్తున్నాయని తెలిపారు. జిల్లాకొక సైబర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికీ రెండు డ్రోన్ కెమెరాలు అందించే ఆలోచన చేస్తున్నామని తెలిపారు. సినిమాలు, సీరియల్స్‌లో అధికంగా హింసను ప్రేరేపించేలా చూపిస్తున్నారని, ఇలాంటి వాటి నివారణకు మేధోమదనం జరుగుతోందని చెప్పారు.

# ఏపీలో భారీ వర్షాలు...

**- అప్రమత్తంగా ఉండాలన్న ఏపీఎస్డీఎంఏ**

**- కొనసాగుతున్న ఉపరితల ఆవర్తనం**

**- ఏపీల మరో నాలుగు రోజుల పాటు వర్షాలు**

**- ఈ నెల 24న బంగాళాఖాతంలో అల్పపీడనం**

**అమరావతి - సూర్య వాస్తవం, జూలై 21**

ఆంధ్రప్రదేశ్‌లో మరో నాలుగు రోజుల పాటు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆయన సూచించారు. నేడు ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో కొన్ని చోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. మిగిలిన జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన తెలిపారు. వర్షాలు, పిడుగుల నేపథ్యంలో ప్రజలు కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది. చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాల దగ్గర నిలబడరాదు. విద్యుత్ స్తంభాలకు, వైర్లకు దూరంగా ఉండాలి. పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి. ఇళ్లల్లో ఉన్నవారు కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి. పిడుగులు పడే సమయంలో విద్యుత్ ఉపకరణాలను ఉపయోగించరాదు. ప్రజలు ఎప్పటికప్పుడు వాతావరణ శాఖ జారీ చేసే హెచ్చరికలను గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రఖర్ జైన్ విజ్ఞప్తి చేశారు.కాగా, పశ్చిమ మధ్య, వాయవ్య బంగళాఖాతం, దక్షిణ ఒడిశా, ఏపీ ఉత్తర కోస్తా వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని ఐఎండీ అమరావతి విభాగం వెల్లడించింది. అంతేగాకుండా, ఈ నెల 24న ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది.

# సంపాదకీయం

## దారి తప్పుతున్న భాష వాదం

భారతదేశం బహుభాషా సంస్కృతికి నిలయం. ప్రతి భాషకు దానిదైన చరిత్ర, సంస్కృతి, అస్తిత్వం ఉన్నాయి. అయితే, కొన్ని దశాబ్దాలుగా భారతదేశంలో భాషా వివాదాలు, ముఖ్యంగా హిందీని ఇతర భాషలపై రుద్దే ప్రయత్నంపై తలెత్తుతున్న ఆందోళనలు నిత్యకృత్యంగా మారాయి. భాషా వివాదాలు భారతదేశానికి కొత్తేమీ కాదు. అయితే, దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో, ఐక్యత, సమగ్రత అత్యవసరమైన ఈ సమయంలో భాష పేరుతో జరుగుతున్న హింస, విభేదాలు సమాజానికి ఏమాత్రం శ్రేయస్కరం కాదు. ఒక భాషను బలవంతంగా రుద్దే ప్రయత్నం చేయడం వల్ల అది సామాజిక అశాంతికి దారితీస్తుంది. భారతదేశంలో భాషా వైవిధ్యాన్ని గౌరవించడం, అన్ని మాతృభాషలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం అత్యవసరం. విద్యార్థులు తమ మాతృభాషలో ప్రాథమిక విద్యను అభ్యసించడం, ఆ తర్వాత ఇతర భాషలను నేర్చుకోవడానికి ప్రోత్సాహం అందించడం సరైన పద్ధతి. హిందీకి దానిదైన ప్రాధాన్యం ఉండవచ్చు. కానీ, అది ఇతర భాషలపై ఆధిపత్యం చెలాయించే ప్రయత్నం చేయకూడదు. అభివృద్ధి అనేది కేవలం ఒక భాష నేర్చుకోవడం వల్ల మాత్రమే రాదు. అది విద్య, నైపుణ్యాలు, ఆర్థిక అవకాశాలు, సామాజిక సమానత్వం, మౌలిక సదుపాయాలు వంటి అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. దేశంలోనే ధనిక రాష్ట్రమైన మహారాష్ట్రలో ప్రస్తుతం భాష, అస్తిత్వం పేరుతో జరుగుతున్న ఆందోళనలు ఈ సమస్య ఎంత లోతుగా పాతుకుపోయిందో స్పష్టం చేస్తున్నాయి. ఒకవైపు ఆర్థికంగా బలంగా ఉన్న రాష్ట్రంలో భాష పేరుతో హింసాత్మక సంఘటనలు జరుగుతుండడం, మరోవైపు రాజకీయ నాయకుల వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోస్తున్నాయి. మహారాష్ట్రలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మరాఠీని రాష్ట్ర భాషగా, ఇంగ్లిష్‌ను రెండో భాషగా, హిందీని మూడో భాషగా తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఆదేశాలివ్వడంతో గత ఏప్రిల్ నెల నుంచి ఆందోళనలు తీవ్రమయ్యాయి. ఈ నిర్ణయం సమాఖ్య విధానానికి అనుగుణంగానే తీసుకున్నామని మహారాష్ట్ర ప్రభుత్వం సమర్థించుకుంది. నిజానికి, భారత విద్యావ్యవస్థకు ప్రోత్సాహం, క్రమబద్ధీకరణ లక్ష్యాలతో ప్రభుత్వం 1968లో జాతీయ విద్యావిధానాన్నిఅమల్లోకి తెచ్చింది. అవసరాన్ని బట్టి దానిని మార్పులు చేస్తోంది. ప్రస్తుతం ఆందోళనలకు కారణమైన త్రిభాషా విధానాన్ని ఐదేండ్ల కిందటే కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దీన్ని దశలవారీగా అమలుచేస్తున్నప్పటికీ, ఇది వివాదాస్పదంగా మారి, గతంలోనూ పలు ఆందోళనలకు దారితీసింది.

మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని సివిల్ సొసైటీ గ్రూపులు, భాషాభిమానులు, ప్రతిపక్ష నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఉత్తర, మధ్య భారత రాష్ట్రాల్లో ప్రధానంగా మాట్లాడే హిందీ భాషను మహారాష్ట్ర ప్రజలపై బలవంతంగా రుద్దేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు. స్వాతంత్ర్యం తర్వాత భాషాప్రయుక్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడంతో మహారాష్ట్ర సహా చాలా రాష్ట్రాల్లో భాష అన్నది సున్నితమైన అంశంగా మారింది. గత ఏడాది, ఇండియా సిలికాన్ వ్యాలీగా పేరొందిన బెంగళూరులో కన్నడ భాషాభిమానులు ఆందోళనలు నిర్వహించారు. కంపెనీలు, షాపుల పేర్లను కేవలం ఇంగ్లిష్‌లోనే గాకుండా స్థానిక భాషలోనూ రాయాలనేది వారి డిమాండ్. ఈ సంఘటనలు భాషా అస్తిత్వ పోరాటాలు కేవలం మహారాష్ట్రకే పరిమితం కాదని స్పష్టం చేస్తున్నాయి. హిందీకి ప్రోత్సాహంపై అనుమానాలు. భారత్‌లో అత్యధికంగా మాట్లాడే భాష హిందీ. హిందీని ప్రోత్సహించడానికి కొన్నేండ్లుగా వివిధ ప్రభుత్వాలు పలు చర్యలు చేపట్టాయి. ఇది స్థానిక సంస్కృతిని దెబ్బతీస్తుందనే సందేహాలు వెల్లువెత్తాయి. హిందీ భాషను సమాజంపై బలవంతంగా రుద్దుతున్నారనే ఆరోపణలు రావడానికి అనేక కారణాలున్నాయి. మొదటగా, జాతీయ భాష అనే నినాదం. రాజ్యాంగం ప్రకారం భారతదేశానికి జాతీయ భాష అంటూ ఏదీ లేదు. హిందీ కేవలం అధికార భాష మాత్రమే. అయినప్పటికీ, హిందీని జాతీయ భాషగా ప్రచారం చేయాలనే తపన హిందీయేతర రాష్ట్రాలలో ఆందోళన కలిగిస్తోంది. 'ఒకే దేశం – ఒకే భాష'. ప్రభుత్వ విధానాలు. కేంద్ర ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, రైల్వేలు వంటి వాటిలో హిందీ వినియోగాన్ని పెంచడం, హిందీలో శిక్షణను తప్పనిసరి చేయడం, ఉద్యోగాలలో హిందీ పరిజ్ఞానానికి ప్రాధాన్యం ఇవ్వడం వంటి చర్యలు హిందీయేతర ప్రజలకు అసమానతలకు దారితీస్తాయని భావిస్తున్నారు. మూడోది, రాజకీయ ప్రకటనలు. బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ తరహా ఆందోళనలు పెరిగాయి. హిందీ మాట్లాడే రాష్ట్రాల్లోని బీజేపీకి చెందిన నాయకులు తరచుగా హిందీకి ప్రాధాన్యాన్ని ఇస్తూ చేస్తున్న వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్నాయి.

'ఒకే దేశం – ఒకే భాష' అనే నినాదం భారతదేశ వైవిధ్యాన్ని విస్మరిస్తుందనే విమర్శ ఉంది. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హిందీ భాషను 'పెద్దమ్మ భాష'గా అభివర్ణించడం తీవ్ర చర్చకు దారితీసింది. ఆయన ఈ వ్యాఖ్యలు చేయడానికి కొన్ని కారణాలు ఉండవచ్చు. జాతీయ సమగ్రత దృక్పథం దీని వెనుక ఒక కారణం. భారతదేశంలో ఎక్కువ మంది ప్రజలు మాట్లాడే భాష హిందీ కాబట్టి, దేశవ్యాప్తంగా కమ్యూనికేషన్ కోసం హిందీ అవసరమని ఆయన భావించి ఉండవచ్చు. 'పెద్దమ్మ భాష'అనే పదం భాషకు ఒక గౌరవాన్ని ఆపాదించాలనే ప్రయత్నంగా కనిపించినప్పటికీ, అది ఇతర మాతృభాషల ప్రాముఖ్యాన్ని తగ్గించి చూసేవిధంగా ఉంది. మరాఠీ మాట్లాడనివారిపై దాడులు. ఏప్రిల్ నెలలో థానే జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలపై మరాఠీలోనే మాట్లాడాలని పట్టుబట్టిన వ్యక్తి దాడికి పాల్పడటం, ముంబయిలో ఒక సెక్యూరిటీ గార్డుకు మరాఠీ తెలియదన్నందుకు స్థానిక ప్రతిపక్ష పార్టీ మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) కార్యకర్తలు కొట్టారని ఆరోపించడం, మే నెలలో ఓ డెలివరీ ఏజెంట్ మరాఠీలో మాట్లాడలేదని ముంబయిలో ఓ జంట డబ్బులు చెల్లించడానికి నిరాకరించడం, తాజాగా మరాఠీలో మాట్లాడలేదని గత వారం ఓ దుకాణ యజమానిపై ఎంఎన్ఎస్ కార్యకర్తలుగా భావిస్తున్న కొంతమంది దాడి చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ ఆందోళనలు, తదనంతర పరిణామాలతో సామాజిక విభజనలు పెరిగాయి. అదే సమయంలో దాదాపు రెండు దశాబ్దాలుగా రాజకీయ వైరం నెరపిన ఇద్దరు నాయకులు తమ విభేదాలను పక్కనబెట్టి కలిసిపోయారు. వారిలో ఒకరు బాల్ థాకరే కుమారుడు కాగా, మరొకరు ఆయన సోదరుడి కొడుకు. స్థానిక ప్రతిపక్షం శివసేన (యూబీటీ) అధిపతి ఉద్ధవ్ థాకరే, ఎంఎన్ఎస్ పార్టీ నాయకుడు రాజ్ థాకరే హిందీ అమలును వ్యతిరేకిస్తూ గత వారం సంయుక్తంగా ర్యాలీ నిర్వహించడం ఈ భాషా రాజకీయాల తీవ్రతను తెలియజేస్తుంది. భాషా వైవిధ్యాన్ని గౌరవించాలి. పవన్ కల్యాణ్ వంటి నాయకులు భాషా విషయాలపై వ్యాఖ్యలు చేసేటప్పుడు, దాని సామాజిక, రాజకీయ, సాంస్కృతిక కోణాలను పూర్తిగా అవగాహన చేసుకొని మాట్లాడాల్సిన బాధ్యత ఉంది. భాషను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం మానేసి, భాషా వైవిధ్యాన్ని దేశ సంపదగా పరిగణించినప్పుడు మాత్రమే భారతదేశం నిజమైన ఐక్యతను, సమగ్రతను, సుస్థిరాభివృద్ధిని సాధించగలదు. త్రిభాషావిధానంపై మహారాష్ట్ర వెనకడుగు. త్రిభాషా విధానంపై మహారాష్ట్రలో ఉద్రిక్తతలు అధికమవ్వడంతో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం వెనకడుగు వేసింది. తన నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.

ఈ త్రిభాషా విధానంపై పునఃపరిశీలనకు ఒక కమిటీని నియమించింది. కానీ, వివాదం ఇంకా సద్దుమణగలేదు. దేశంలోనే అత్యంత ధనిక నగరపాలక సంస్థ ముంబయి సిటీ సహా మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికలు చాలాకాలంగా వాయిదా పడుతూ వచ్చాయి. వాటి నిర్వహణకు సన్నద్ధమవుతున్న తరుణంలో ఈ భాషాపరమైన వివాదం రేగి, అధికార కూటమికి, ప్రతిపక్ష పార్టీలకు మధ్య రాజకీయ వేడిని రాజేసింది. పొలిటికల్ గేమ్స్ ఆడుతున్నారంటూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారు. ఈ భాషా వివాదం కేవలం రాజకీయ ప్రకటనలకే పరిమితం కాలేదు, హింసాత్మక సంఘటనలకు కూడా దారితీసింది. మరాఠీ మాట్లాడనివారిపై, మరాఠీయేతరులపై దాడులు జరుగుతున్నాయి.

# మీడియా తరపున

# 'మర్కజ్'కు 'మాఫీనామా' కావాలి

- ఢిల్లీ హైకోర్టు తీర్పు.. 'గోదీ మీడియా'కు చెంపపెట్టు
- 'తబ్లీగీ' సభ్యుల నిర్దోషిత్వం వార్త.. ఎందుకు 'బ్రేకింగ్' కాలేదు
- చేసిన తప్పునకు క్షమాపణలు చెప్పే ధైర్యం ఆ మీడియాకు ఉందా?
- తప్పుడు సమాచారంతో సామరస్యాన్ని దెబ్బతీసిన మీడియా
- ఢిల్లీ హైకోర్టు తీర్పు మీడియాకు మేల్కొలుపు అవుతుందా?



విదేశీయులకు ఆశ్రయం కల్పించారని, ఉద్దేశ్యపూర్వకంగా కరోనా వ్యాప్తి చేశారనే ఆరోపణలతో 70 మంది తబ్లీగీ జమాత్ సభ్యులపై ఢిల్లీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లు, దాఖలు చేసిన చార్జిషీట్ లను రద్దు చేస్తూ ఇటీవల ఢిల్లీ హై కోర్టు తీర్పు ఇచ్చింది. పోలీసులు చేసిన నేరారోపణలపై ఎలాంటి ఆధారాలు లేవని స్పష్టం చేసింది. అందరినీ నిర్దోషులుగా ప్రకటించ డమే కాకుండా.. 'వారు లాక్ డౌన్ కారణంగా మర్కజ్ లో చిక్కుకున్న నిస్సహాయులు' అని వ్యాఖ్యానించింది. అయితే 2020లో కోవిడ్–19 మహమ్మారి తీవ్ర రూపం దాల్చిన సమయంలో, ఢిల్లీలోని నిజాముద్దీన్ మర్కజ్‌లో జరిగిన సమావేశాన్ని కారణంగా చూపుతూ.. ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకుని తబ్లీగీ జమాత్ పై పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేసిన మీడియా.. ఢిల్లీ హై కోర్టు తీర్పు వార్తను మాత్రం తొక్కిపెట్టింది. జడ్జిమెంట్ వార్తను కొన్ని సెకన్లకు మాత్రమే పరిమితం చేసింది. 2020లో 'కరోనా జిహాద్' అనే హ్యాష్ ట్యాగ్ తో ముస్లింలపై విషం చిమ్మిన చానెల్స్.. ఇప్పుడు కోర్టు తీర్పును మాత్రం బ్రేకింగ్ న్యూస్‌గా ప్రసారం చేయడానికి భయపడుతున్నాయి.

*లాక్ డౌన్ కు ముందే సమావేశం*

కొవిడ్ ను ఒక మహమ్మారిగా ప్రపంచ ఆరోగ్య సంస్థ 2020 మార్చి 11న ప్రకటించింది. దీంతో 200 మందికి మించి సమావేశాలపై భారత ప్రభుత్వం మార్చి 13న నిషేధం విధించింది. ఆ తర్వాత మత సమావేశాలను 50 మందికి పరిమితం చేస్తూ మార్చి 16న ఆదేశాలు జారీ చేసింది. మార్చి 24న దేశవ్యాప్త లాక్‌డౌన్ విధించింది. అయితే అంతకుముందే ఢిల్లీలోని నిజాముద్దీన్ మర్కజ్ లో అంతర్జాతీయ మత సమావేశానికి సంబంధించి షెడ్యూల్ ఖరారైంది. మార్చి 13, 14, 15 తేదీల్లో ఈ సమావేశాన్ని నిర్వహించారు. అంటే కొవిడ్–19 మహమ్మారి గురించి పూర్తి అవగాహన లేని సమయంలో, లాక్‌డౌన్ ప్రకటనకు ముందే ఈ సమావేశం పూర్తయింది. ఒక్కసారిగా లాక్ డౌన్ ప్రకటించడంతో మర్కజ్ లో ఉన్న వందలాది మంది విదేశీయులు భారత్ లోనే చిక్కుకుపోయారు.

*ఉద్దేశ్యపూర్వక దుష్ప్రచారం*

ముస్లిం సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని అనేక మీడియా సంస్థలు మర్కజ్ సమావేశంపై దుష్ప్రచారం చేశాయి. కొవిడ్ వ్యాప్తికి ప్రధాన కారణంగా చిత్రీకరించాయి. 'కరోనా జిహాద్', 'మానవ బాంబులు', 'సూపర్ స్ప్రెడర్స్' వంటి శీర్షికలతో ముస్లింల పట్ల ద్వేషాన్ని పెంచాయి. ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో తబ్లీగీ జమాత్ సభ్యులు ఆస్పత్రిలో అసభ్యంగా ప్రవర్తించారని, నాన్–వెజ్ ఆహారం డిమాండ్ చేశారని తప్పుడు వార్తలు ప్రసారం చేశాయి. ఈ దుష్ప్రచారం ముస్లింలపై వివక్షకు, సామాజిక బహిష్కరణకు దారితీసింది. దేశవ్యాప్తంగా అనేక చోట్ల ముస్లిం సమాజంపై దాడులకు కారణమైంది. సామాజిక సామరస్యాన్ని సైతం దెబ్బతీసింది.

*నిరాధార ఆరోపణలన్న ఢిల్లీ హై కోర్టు..*

తబ్లీగీ జమాత్ కు చెందిన 70 మంది భారత పౌరులపై పోలీసులు చేసిన ఆరోపణలు నిరాధారమైనవని ఢిల్లీ హై కోర్టు స్పష్టమైన తీర్పు చెప్పింది. వారికి కొవిడ్ పాజిటివ్ ఉన్నదని, లేదా 2020 మార్చి 24 తర్వాత వారు మర్కజ్ నుంచి బయటకు వెళ్లారని, కొవిడ్ వ్యాప్తి చేశారని ఏ ఒక్క ఆధారం లేదని జడ్జిమెంట్ లో పేర్కొంది. లాక్ డౌన్ విధించినప్పుడు వారు ఎక్కడికి వెళ్లగలుగుతారని ప్రశ్నించింది. వారంతా లాక్‌డౌన్ కారణంగా మర్కజ్‌లో చిక్కుకుపోయిన నిస్సహాయ వ్యక్తులని వ్యాఖ్యానించింది. మర్కజ్‌లో నివసించడం, విదేశీయులకు ఆశ్రయం కల్పించడం నిషేధ ఆదేశాల ఉల్లంఘన కాదని స్పష్టం చేసింది. ఎఫ్ఐఆర్‌లు, చార్జిషీట్లను కొనసాగించడం న్యాయ ప్రక్రియ దుర్వినియోగానికి సమానమని అభిప్రాయపడుతూ వాటిని రద్దు చేసింది. కాగా, అంతకు ముందే బాంబే హై కోర్టుతోపాటు ఇతర కోర్టులు కూడా ఇలాంటి తీర్పులనే వెలువరించాయి. అంతేకాకుండా తబ్లీగీ జమాత్ సమావేశం గురించి మీడియా రిపోర్టింగ్‌ను విమర్శిస్తూ, 'దేశంలో ప్రతీదీ మతపరమైన కోణంలో చూపబడుతోంది. ఇది దేశానికి చెడ్డ పేరు తెస్తుంది' అని 2021లో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్వీ రమణ వ్యాఖ్యానించారు.


*చేసిన తప్పునకు క్షమాపణలు అవసరమే..*

తబ్లీగీ జమాత్ ఘటనపై చేసిన రిపోర్టింగ్.. భారత మీడియా యొక్క బాధ్యతారాహిత్యాన్ని, సంక్షోభ సమయంలో ఒక నిర్దిష్ట సమాజాన్ని లక్ష్యంగా చేసుకునే విధానాన్ని బహిర్గతం చేసింది. కానీ అప్పట్లో ద్వేషాన్ని రెచ్చగొట్టిన మీడియా.. ఢిల్లీ హై కోర్టు తీర్పు తర్వాత మౌనంగా ఉండడం సరికాదు. టీఆర్పీ కోసం, ఒక పార్టీ రాజకీయ లబ్ధి కోసం ముస్లింలపై దుష్ప్రచారం చేసిన మీడియా.. ఢిల్లీ హై కోర్టు తీర్పు తర్వాతైనా క్షమాపణలు చెప్పాల్సిన అవసరమున్నది. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పేర్కొనబడే మీడియాకు విశ్వసనీయత ఎంతో అవసరం. అయితే, తబ్లీగీ జమాత్ ఘటనలో.. మీడియా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసి, సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసింది. ఇప్పుడైనా మీడియా తన తప్పిదాలను సరిదిద్దుకోవాలి. చేసిన తప్పునకు క్షమాపణలు కోరాలి. ఇది మీడియాపై విశ్వసనీయతను మరింత పెంచుతుంది.

–ఫిరోజ్ ఖాన్,
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్,
9640466464

# లోకేష్... నీ టాలెంట్ సూపర్...

**ఏలూరు – సూర్య వాస్తవం**



ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ఆసక్తి చూపడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా జరిగిన చర్చల్లో ఏపీలో సౌరశక్తి, మైక్రో ఇరిగేషన్, పర్యాటక రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు మహీంద్రా గ్రూప్ సిద్ధంగా ఉందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈవీ వాహనాలు, రక్షణ, ఏరోస్పేస్ తయారీ రంగాల్లో పెట్టుబడులకు రాయితీలు ఇస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే నారా లోకేష్.. టాప్ ఇండస్ట్రిలియస్ట్స్‌తో టచ్‌లో ఉం డేందుకు వినూత్న ప్రయత్నాలు చేస్తున్నారు. తాజాగా మహీంద్రా గ్రూపు తమ కంపెనీకి సంబంధించిన ఓ ప్రకటనను తెలుగులో రూపొందించింది. ఒక్క నిర్ణయం చాలు...మీ విధి మీ చేతుల్లో ఉంది. ట్రక్ మార్చండి. మీ విధిని వశం చేసుకోండి అని ఆనంద్ మహీంద్రా తన సోషల్ మీడియా అకౌంట్‌లో దాన్ని షేర్ చేశారు. ఆ ప్రకటనపై నారా లోకేష్ స్పందించారు. తెలుగు ప్రకటన చాలా నచ్చింది సార్. మీ వాహనాలకు ఏపీ పెద్ద మార్కెట్. ఏపీలో అధునాతన ఆటోమోటివ్ ఎకో సిస్టమ్, పెద్ద మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవడానికి సన్ రైజ్ స్టేట్ అయిన ఆంధ్రప్రదేశ్‌లో మహీంద్రా ప్లాంట్‌ను ప్రారంభించాలని కోరారు. ఏపీకి వస్తే.. ఉన్న అవకాశాలను తెలియచేయడానికి సిద్ధంగా ఉంటామన్నారు. లోకేష్ ఆఫర్ పై ఆనంద్ మహీంద్రా కూడా వెంటనే స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో అనేక అవ కాశాలు ఉన్నాయని.. ఏపీ జర్నీలో తాము కూడా భాగం అవుతామన్నారు. వివిధ రంగాల్లో కలిసి పని చేసేందుకు తమ బృందాలు ఇప్పటికే చర్చలు జరుపుతు న్నాయన్నారు. సోలార్, మైక్రో ఇరిగేషన్, టూరిజం వంటి రంగాల్లో పెట్టుబడులు పెడుతున్నామన్నారు. మన ప్రయాణం ఇప్పుడే ప్రారంభమైంది...ముందు ఏమి ఉందో చూద్దామని తెలుగులో రిప్లై ఇచ్చారు. ఈ వారంలోనే నారా లోకేష్ కర్ణాటకలో ఏరో స్పేస్ పార్క్ భూ సేకరణను అక్కడి ప్రభుత్వం రద్దు చేయడంతో వెంటనే లోకేష్ స్పందించారు. తమ వద్ద భూమి అందుబాటులో ఉందని.. రావాలని ఏరో కంపెనీలకు పిలుపునిస్తూ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ వైరల్ అయింది. దీంతో కర్ణాటక పరిశ్రమల మంత్రి కూడా స్పందించాల్సి వచ్చింది. తాము భూసేకరణనుక్యాన్సిల్ చేశాం కానీ ఏరో స్పేస్ పార్క్ ని కాదన్నారు. తమ వద్ద మంచి ఎకోసిస్టం ఉందన్నారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆనంద్ మహీంద్రా ఆసక్తి చూపడంతో.. నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. 'మనం కలిసి పని చేద్దాం. ఈవీ వాహనాలు, రక్షణ, ఏరోస్పేస్ తయారీ రంగాల్లోకి మీ సంస్థను విస్తరించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా రంగాల్లో పెట్టుబడులు పెట్టే వాళ్లకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున రాయితీలు ఇవ్వనుంది. మీరు వీటి తయారీకి ఏపీని ఎంచుకుంటేసంతోషిస్తాం' అని లోకేష్ పేర్కొన్నారు. ఇప్పుడు వీరిద్దర మధ్య జరిగిన చిట్ చాట్ ఆసక్తికరంగా మారింది. ఏదేమైనా ఒక్క పోస్ట్‌తో లోకేష్.. ఆనంద్ మహీంద్రాను ఒప్పించడం గ్రేట్ అంటున్నారు. ఆయనపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు జనాలు.

# మళ్లీ ఆశ చిగురిస్తోందా

**విశాఖపట్టణం– సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్ లో భారతీయ జనతా పార్టీకి ఓటు బ్యాంకు లేదు. మోదీ చరిష్మా ఉన్నప్పటికీ స్థిరమైన ఓటు బ్యాంకు కొన్ని దశాబ్దాల నుంచి లేదు. నేటికీ ఆ ఓటు బ్యాంకు శాతం మాత్రం పెరగలేదు. టీడీపీతో పొత్తు పెట్టుకుని పోటీ చేసిన నాడే ఏదో నాలుగైదు సీట్లు వస్తాయి. ఇక్కడ పార్టీ అధ్యక్షులు మారినా.. సామాజిక వర్గాల పరంగా ఎంపిక చేసినా.. ఫలితం లేదు. అనేక ప్రయోగాలు చేసిన కేంద్ర నాయకత్వం చివరకు ఆంధ్ర ప్రదేశ్‌లో ఒంటరిగా వెళ్లలేమని డిసైడ్ అయినట్లుంది. అందుకే తొలి నుంచి పార్టీని నమ్ముకున్న వారికి మాత్రమే కీలక పదవులను అప్పగిస్తూ వస్తుంది. ఎవరికీ విడిగా పోటీ చేసే పరిస్థితి లేదు. 2019లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి ఉద్దండులైన వారంతా ఓటమినే చవి చూశారు... ఎవరూ గెలవలేదు. కొన్ని చోట్ల అయితే డిపాజిట్లు కూడా రాలేదు. ఇప్పుడు పొత్తుతో ఎన్నికయిన పురంద్రీశ్వరి పార్లమెంటు సభ్యురాలిగా విశాఖలో ఒంటరిగా పోటీ చేసి ఓటమిపాలయ్యారు. మొన్న పొత్తుతో రాజమండ్రి నుంచి గెలిచారు. విష్ణుకుమార్ రాజు 2014లో గెలిచారు. 2014 ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా గెలిచారు. అంతే తప్ప 2019 ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసి గెలవలేకపోయారు. ఇక సోము వీర్రాజు కూడా అంతే.

కన్నాలక్ష్మినారాయణ నరసరావుపేట ఎంపీగా 2019 ఎన్నికలలో పోటీ చేసి ఓడిపోయి మొన్న టీడీపీలో చేరి సత్తెనపల్లి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇలా చాలా ఎవరిని తీసుకున్నా బీజేపీ ఒంటరిగాపోటీ చేసినప్పుడు తోలని చెప్పుకుంటున్న వారు కూడా గెలవలేకపోయారు. . అంటే బీజేపీకి ఏపీలో ఏ మాత్రం ప్రజాదరణ, ఓటు బ్యాంకు ఉందో అర్థం చేసుకోవచ్చు. నాయకత్వ లేమితో పాటు ఎవరికీ వ్యక్తిగత ఇమేజ్ లేదని, వారికి గెలిచే సత్తా లేదని రికార్డులు చెబుతున్నాయి. అందుకే బీజేపీ కేంద్ర నాయకత్వం కూడా ఈ సారి గెలిచినప్పటికీ పార్టీలో తామే కీలకం అని భావిస్తున్న వారిని పక్కన పెట్టింది. కేంద్ర మంత్రి పదవిని శ్రీనివాసరాజుకు ఇచ్చింది. రాష్ట్ర మంత్రి పదవిని సత్యకుమార్ యాదవ్ కు కేటాయించింది. రాజ్యసభ పదవిని పాక సత్యనారాయణకు ఇచ్చింది. అంటే కమలం పార్టీ నాయకుల సత్తా కేంద్ర నాయకత్వానికి అర్థమయిందనే అంటున్నారు. అందుకే పార్టీ వీరికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదని చెబుతున్నారు. ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి కూడా పార్టీకి నమ్మకంగా ఉన్న మాధవ్ ను ఎంపిక చేసిందంటున్నారు. మొత్తం మీద కేంద్ర నాయకత్వానికి రాష్ట్ర నాయకుల మీద విశ్వాసం లేదన్నది మాత్రం అర్థమయినట్లు కనిపిస్తుంది.

# పచ్చిరొట్ట పైర్లను వాడటం ద్వారా 25 శాతం ఎరువులు ఆదా

## - ఇన్‌చార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ




**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం, జులై 21 :** పచ్చిరొట్ట పైర్లను వాడటం ద్వారా 25 శాతం ఎరువులు ఆదా అవుతుందని ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పేర్కొన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట పైర్లను వాడటం ద్వారా 25 శాతం ఎరువులు ఆదా.. మీకు తెలుసా ? అనే పోస్టర్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుతో మట్టికి జీవం వస్తుందన్నారు. పచ్చిరొట్ట ఎరువులు (వర్షాకాలానికి ముందు పొడి విత్తనాలు విత్తడం) ద్వారా నేలసారం పెంపు, నేల నిర్మాణం పటిష్టం, ఆరోగ్యకరమైన నేల, నేలలో వృధా తగ్గింపు, సాగు ఖర్చులు తగ్గిస్తుంది, 25 శాతం ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తాయని తెలిపారు. జీవన ఎరువులు వినియోగిస్తే 10 శాతం ఎరువులు ఆదా చేయ వచ్చుని, జీవన ఎరువులతో పంటకు బలం చేకూ రుతుంది అని అన్నారు. జీవన ఎరువులు (బయో ఫర్టిలైజర్స్), నత్ర జని ఎరువులైన రైజోబియం, అజో టోబాక్టర్, అజో స్పైరిల్లం, బ్లూ గ్రీన్ ఆల్గే, అజోల్లా, మైకోరైజా, వాతావరణ నత్రజనిని మట్టిలో నిలిపి మొక్కకు ఉపయోగ పడుతుందన్నారు. ఫాస్పరస్ కరిగించు ఎరువులు , మరియు పొటాష్ కరిగించు ఎరువులు నేలలోని పోషకాలను కరిగించి పంటకు అందిస్తాయన్నారు. జీవన ఎరువులు (బయోఫర్టిలైజర్స్) వాడేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జీవన ఎరువుల కాలపరిమితి 6-12నెలలు ఉంటుందని, గడువు మించని ఎరువులు వాడాలన్నారు. రసాయనిక ఎరువులు, కీటకనాశకాలతో కలిపి వేయకూడదని, నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు వాడటం మంచిదని సూచించారు.

**8 మంది బధిరులకు టచ్ ఫోన్లు పంపిణీ :** అనంతరం వికలాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 8 మంది బధిరులకు టచ్ ఫోన్లను ఇంచార్జి జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. ఒక్కోటి 15 వేల రూపాయలు విలువైన టచ్ ఫోన్లను ఇంటర్ క్వాలిఫికేషన్ కలిగిన 8 మంది బధిరులకు టచ్ ఫోన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా రెవెన్యూ అధికారి మాలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామకృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జునుడు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అత్యధిక వేతనంతో ఎంపికై సత్తా చాటిన

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూలై 21:**అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్) విద్యార్థి అంతర్జాతీయ స్థాయిలో ఘనత సాధించాడు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ విద్యాసంస్థలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఎం.టెక్ చదువుతున్న ఎస్. మహమ్మద్ అఫ్జల్, ప్రఖ్యాత ఫెడరల్ బ్యాంక్ (ఇంటర్నేషనల్) సంస్థ నిర్వ హించిన కఠినమైన ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరచి, ఐటీ ఆఫీసర్గా ఉద్యోగానికి ఎంపికయ్యాడని,ఈ ఉద్యోగానికి రూ. 12.54 లక్షల వార్షిక వేతనం అందు తుందని వివరించారు. దీనిపై డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి స్పందిస్తూ "ఇది మా కళాశాల విద్యార్థుల సత్తాను చాటే మరో మైలు రాయిగా అభివర్ణిస్తూ, అఫ్జల్ ఎంతో కృషితో, నైపుణ్యాలతో, ఎంపిక ప్రక్రియలో పాల్గొని ఈ విజయాన్ని సాధించాడని తెలియజేశారు . ఫెడరల్ బ్యాంక్ నిర్వహించిన టెక్నికల్, ఇంటర్వ్యూ, గ్రూప్ డిస్కషన్ వంటి అనేక దశలను విజయ వంతంగా అధిగమించి ఈ అవకాశాన్ని అందిపు చ్చుకు న్నాడు" అని పేర్కొన్నారు.అతని ఈ విజయానికి కళాశాల నిర్వహణ, ఉపా ధ్యాయుల సూచనలు, ప్రోత్సాహమే ప్రధాన కారణమని, ప్రతి విద్యార్థికి అర్హతను పెంచేలా మౌలిక సదుపాయాలు, అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహి స్తున్నట్లు చెప్పారు. కేవలం సిలబస్ నెరవేర్చడమే కాకుండా విద్యార్థుల్లో ఉద్యోగ నైపుణ్యాలు పెంపొందించే లక్ష్యంతో కళాశాల ముందుకు సాగుతుందని వివరించారు. ఈ సంద ర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సి పాల్ డా. వి. వెంకటరమణ, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్, కంప్యూటర్ సైన్స్ విభా గాధిపతి శుభహాన్, ఇతర విభాగాల అధిపతులు, అధ్యాపకులు మహమ్మద్ అఫ్జల్‌ను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ విజయం ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని, అంతర్జాతీయ స్థాయిలో తమ కళాశాల పేరు మళ్లీ వినిపించేందుకు ఇది ఒక శుభపరిణామమని వారు అభిప్రాయపడ్డారు.

# పేద విద్యార్థులకు అండగా మంత్రి సత్య కుమార్

## - పదో తరగతి తర్వాత ఇంటర్ కూడా మేమే చూసుకుంటాం : హరీష్ బాబు స్పష్టం



**ధర్మవరం - సూర్య వాస్తవం,జూలై 21 :**ధర్మవరం నియోజ కవర్గంలోని పలు పేద కుటు ంబాల తల్లిదండ్రులు ఇటీవల ధర్మవరంలోని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయాన్ని సంప్రదించి, తమ కుమార్తెలకు ధర్మవరం నియోజకవర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాల యంలో (కేజీబీవీ) ప్రవేశం కల్పించాలని విన్న వించారు. విషయాన్ని మంత్రి కార్యాలయ సిబ్బంది మంత్రికి తెలియజేయగా, వెంటనే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి 28 మంది బాలికలకు ప్రవేశం కల్పించా ల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల మేరకు కార్యాలయ సిబ్బంది కేజీబీవీ పాఠశాల అధికా రులతో సంప్రదించి సకాలంలో పిల్లలకు ప్రవేశం కల్పించారు. ఈ సందర్భంగా నేడు మంత్రి తరపున ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మంత్రి శు భాకాంక్షలతో కూడిన వ్యక్తిగత లేఖలను తల్లిదండ్రులకు అందించారు. మంత్రిగారి లేఖలో ఇటీవలి కాలంలో మీరు ధర్మవరంలోని నా కార్యాలయానికి వచ్చి, మీ కుమార్తెకు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రవేశం కల్పించాలని చేసిన విన్నపం నా దృష్టికి వచ్చింది. మీ కోరిక మేరకు నా కార్యాలయం సిబ్బంది, సంబంధిత అధికారులతో మాట్లాడి, పాఠశాలలో ప్రవేశం మంజూరు చేయించారు. ఈ అవకాశం మీ కుమార్తె ఉజ్వల భవిష్యత్తుకు నాంది అవుతుందని, నాణ్యమైన విద్య, సమగ్రమైన అభివృద్ధి, సురక్షిత వాతావరణం ఈ పాఠశాలలో ఆమెకు లభిస్తాయని నేను విశ్వసిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో భాగంగా పిల్లలందరికీ అవసరమైన పుస్తకాలు కూడా పంపిణీ చేయబడ్డాయి. కార్యక్రమాన్ని నిర్వహించిన హరీష్ బాబు మాట్లాడుతూ, ఈ విద్య అవకాశాన్ని బాగా వినియోగించుకొని, పదో తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణులైతే, వారి ఇంటర్మీడియట్ చదువు బాధ్యతను కూడా మేమే తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, బత్తలపల్లి మండల అధ్య క్షులు భాస్కర్, ధర్మవరం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంక నాగార్జున, పోతుకుంట రాజు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విధులకు

# ఆటంకం కల్గించిన ఇద్దరిపై కేసు నమోదు

**-14 రోజుల రిమాండ్**

**- అనంతపురం త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్**

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 21:** అనంతపురంలో బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆటంకం కల్గించిన ఇద్దరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయడంతో పాటు 14 రోజుల రిమాండ్ కు పంపడం జరిగిందని త్రీటౌన్ సి.ఐ శాంతిలాల్ తెలిపారు. నిన్న మధ్యాహ్నం 3 గంటల సమయంలో స్థానిక గుత్తి రోడ్డు సమీపంలో ఓపెన్ డ్రింకింగ్ చేస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే... బ్లూకోల్ట్స్ విధులలో వున్న కానిస్టేబుల్ గంగరాజు , హెూంగార్డ్ రామాంజినేయులు ఆ ప్రదేశానికి వెళ్లారు. బుక్కరాయసముద్రం మండలం ఎల్బీనగర్ కు చెందిన షేక్ షఫీ, షేక్ టిప్పు సుల్తాన్ లు బహిరంగంగా మద్యం సేవిస్తుండటాన్ని పోలీసులు గమనించారన్నారు. చట్ట వ్యతిరేకమని ఓపెన్ డ్రింకింగ్ చేయరాదని పోలీసులు సూచించారు. పెడచెవిన పెట్టడమే



కాకుండా బ్లూకోల్ట్స్ సిబ్బంది విధులకు ఆ ఇద్దరు ఆటంకం కల్గించారన్నారు. ఈక్రమంలో ... షేక్ షఫీ, షేక్ టిప్పు సుల్తాన్ లపై కేసు నమోదు చేయడంతో పాటు అరెస్టు చేశామన్నారు. వీరిని... మొబైల్ కోర్టు ముందు హాజరు పరచడంతో 14 రోజుల రిమాండ్ కు ఆదేశించడంతో జిల్లా జైలుకు తరలించామన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రుల చెంతకు చేర్చిన పోలీసులు



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 21:** తప్పిపోయిన నాలుగేళ్ల బాలుడిని గంట వ్యవధిలోనే నాలుగో పట్టణ పోలీసులు తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. సిఐ జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం... అనంతపురం పట్టణంలోని స్థానిక ఆలుమూరు రోడ్డు సమీపంలో నివాసముంటున్న కమలమ్మ, బొజ్జన్నల కుమారుడు (4 సం.,) సోమవారం ఉదయం ఆడుకుంటూ ఇంటి నుండీ బయటికొచ్చి...తిరిగి ఇంటికి ఎలా వెళ్లాలో తెలియక రుద్రంపేట బైపాస్ వద్ద ఏడుస్తూ తిరుగుతున్న చిన్నారిని చూసి స్థానికులు డయల్ - 100కు సమాచారం చేరవేశారు. అనంతపురం 4 పట్టణ సి.ఐ జగదీష్ వెంటనే స్పందించి బ్లూకోల్ట్స్ సిబ్బందిని చిన్నారి ఉన్న ప్రదేశానికి పంపారు.చేతన్ ను చేరదీసి పోలీసు స్టేషన్ కు తీసికెళ్లి సురక్షితంగా ఉంచారు. మరోవైపు ఆ చిన్నారి తల్లిదండ్రుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి ఆరా తీయించారు.ఆలుమూరు రోడ్డు సమీపంలో ఉంటున్న కమలమ్మ, బొజ్జన్నల అడ్రస్ కనుక్కొని పోలీసు స్టేషన్లో ఆ చిన్నారిని అప్పగించారు.కేవలం గంట లోపు తమ చిన్నారిని తమ వద్దకు చేర్చడంతో సంతోషపడుతూ 4వ పట్టణ పోలీసులకు ఆ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిర్లక్ష్యం ఖరీదు.. నిండు పసిప్రాణం

### - ప్రభుత్వ ఆసుపత్రిలో పుట్టిన పాప మృతి



**నంద్యాల - సూర్య వాస్తవం, జూలై 21:**వైద్యుల పర్యవేక్షణ లేక పుట్టిన బిడ్డ మృతి చెందినట్లు ఆరోపణలుకాన్పుల వార్డులో మంచాలు లేక గర్భిణీల నరకయాతన నంద్యాల జిల్లా ఆస్పత్రిలో గర్భిణీకి సిజరిన్ చేయాలని చెప్పి సమయానికి వైద్యురాలు అందుబాటులో లేకపోవడంతో సోమవారం నర్సుల ఆధ్వర్యంలో ప్రసవం కావడంతో పుట్టిన వెంటనే బిడ్డ చనిపోయినట్లు సమాచారం కాన్పు అయిన మహిళ పరిస్థితి కూడా రక్తం ఎక్కువ పోవడంతో విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు కాన్పుల వార్డులో మంచాలు లేకపోవడంతో జిల్లా ఆస్పత్రి కావడంతో గర్భిణులు వచ్చి నానా అగచాట్లు పడుతున్నట్లు హాస్పిటల్ కి వచ్చినవారు వాపోతున్నారు.

## కూటమి ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

### - వైసీపీ మహిళ విభాగంను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, జూలై 21:** ఏడు గుర్రాల పల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై హెూం మంత్రి అనితకు వినతి పత్రం ఇచ్చేం దుకు వెళు తున్న మహిళ విభా గం నగర అధ్యక్షురాలు సాకే చంద్రలేఖను ఒకటో పట్టణ పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....ఈ కూట మి ప్రభుత్వంలో మహిళలుకు రక్షణ లేకుండా పోయిందని, కూటమి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మరిచి, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని, సాకే చంద్రలేఖ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చరిగారు.

గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో దిశా యాప్ ద్వారా మహిళలను అన్ని విధాలుగా ఆదుకున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని సాకే చంద్రలేఖ అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రధాన కార్యదర్శి హాజర, నగర్ ప్రధాన కార్యదర్శి లీలావతి, కార్పొరేటర్ జయలలిత, నగర ప్రధాన కార్యదర్శి ఉషా, ఎగ్జిక్యూటివ్ నెంబర్ జయమ్మ, మహిళ మహిళ నాయకులు తలారి ఉష, రాధా యాదవ్, లక్ష్మి, పాల్గొన్నారు.



## జెడ్పీ ఉద్యోగి శివ నారాయణరెడ్డి మృతి

### - సంతాపం తెలిపిన జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం టౌన్ - సూర్య వాస్తవం, జూలై 21:** అనంతపురంలోని హౌసింగ్ బోర్డులో నివాసముంటున్న జెడ్పీ ఉద్యోగి శివ నారాయణ రెడ్డి సోమవారం తెల్లవారు జామున తుదిశ్వాస వదిలారు. మొన్నటి వరకు జిల్లా పరిషత్‌లో టైపిస్ట్‌గా పనిచేసిన శివ నారాయణరెడ్డి ఇటీవల జరిగిన బదిలీల్లో పెనుకొండలోని ఆర్. డబ్ల్యు.ఎస్ డివిజన్ కార్యాల యంలో టైపిస్ట్‌గా మారారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆయన.. ఆదివారం రాత్రి భోజనం చేశాక నిద్రపోయారని జెడ్పీ ఉద్యోగులు తెలిపారు. తెల్లారినా లేవకపోవడంతో పాటు కదలికలు లేకపోవడంతో కుటుంబ సభ్యులు నిద్రలేపేందుకు ప్రయత్నించారన్నారు. అయితే ప్రయోజనం లేకపోవడంతో చనిపోయినట్లు నిర్ధారించుకున్నారని తెలిపారు.సౌమ్యుడిగా ఉంటూ.. అందరితో మంచిగా ఉండే శివ నారాయణ రెడ్డి ఇక లేరని తెలిసి జెడ్పీ ఉద్యోగులు ఆవేదనకు లోనయ్యారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు.

**జెడ్పీ చైర్ పర్సన్ గిరిజమ్మ దిగ్భ్రాంతి:** టైపిస్ట్ శివ నారాయణ రెడ్డి మరణించినట్లు తెలియగానే జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. క్రమ శిక్షణ కలిగిన మంచి ఉద్యోగిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు. జెడ్పీ సీఈఓ శివ శంకర్, డిప్యూటీ సీఈఓ లక్కిరెడ్డిపల్లి వెంకటసుబ్బయ్య కూడా శివ శంకర్ రెడ్డి మృతికి సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. విషయం తెలిసిన వెంటనే జెడ్పీ ఉద్యోగులందరూ హౌసింగ్ బోర్డులోని మృతిని ఇంటికి వెళ్లి శివనారాయణ రెడ్డి భౌతికకాయాన్ని సందర్శించి నివాళ్లులర్పించారు.

## యాప్‌లతో అంగన్‌వాడీల్లో అక్రమాలకు చెక్

### - లబ్ధిదారులకు నేరుగా సరుకుల పంపిణీ
### - హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు




**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూలై 21:** చిన్నారులు, బాలింత లు, గర్భిణులు ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్?వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, సరుకులు పంపిణీ చేస్తున్నాయి. కొన్నిచోట్ల అవి అనర్హులకు చేరుతు న్నాయనే ఆరోపణలున్నాయి. మరి కొన్నిచోట్ల లబ్ధిదారులకు ఇవ్వకపోయినా ఇచ్చినట్లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ చర్యలు తీసుకుంది. ముఖ ఆధారంగా పనిచేసే పోషణ్ ట్రాకర్, బాల సంజీవని యాప్?లను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీనిపై లబ్ధిదారుల నుంచి హర్షం వ్యక్తమవుతోంది.కొన్నేళ్ల క్రితం వరకు అంగన్?వాడీ కేంద్రాలు అక్రమాలకు నిలయాలుగా ఉండేవి. ఈ పరిస్థితిని కట్టడి చేస్తూ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్రస్తుతం ఈ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందించే సరుకులు, పోషకాహారానికి సంబంధించి వారి ముఖ గుర్తింపు తీసుకున్నాకే పంపిణీ చేస్తున్నారు. ఫలితంగా అక్రమాలను నియంత్రించి లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుంది. అంగన్? వాడీ కేంద్రాల ద్వారా లబ్ధిదారులకు అందాల్సిన సరుకులు పక్కాగా అందేలా చర్యలు చేపట్టింది. పోషణ్ ట్రాకర్, బాల సంజీవని యాప్?లలో వివరాల నమోదు వల్ల ఎప్పటికప్పుడు సమాచారం అధికారులకు చేరుతోంది. తద్వారా అక్రమాలకు తావు లేకుండా పారదర్శకంగా సరకుల పంపిణీ ప్రక్రియ సాగుతోందని లబ్ధిదారులు చెబుతున్నారు. దీంతో తమకు అందాల్సిన వస్తువులు సక్రమంగా అందుతున్నాయని పేర్కొంటున్నారు.

## పాఠశాలలో కెరియర్ గైడెన్స్, మెంటల్ హెల్త్‌పై కౌన్సిలింగ్

**పత్తికొండ టౌన్-సూర్య వాస్తవం జూలై 21:** పత్తికొండ మండలం పులికొండ గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల పులికొండలో టెన్త్ క్లాస్ విద్యార్థులు పబ్లిక్ పరీక్షలలోఒత్తిడిని ఎలాఅధిక మించి ఉత్తీర్ణత సాధించాలి, పదవ తరగతి తరువాత వారి జీవితానికి ఉపయోగపడే ఉపాధి రంగాల గురించి పులికొండ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు ఎం.మారుతీ మాట్లాడుతూ టెన్త్ తరువాత పాలిసెట్ డిప్లమా, టెక్నికల్ కోర్స్, డెడ్ సెట్‌ల ద్వారా త్వరగా జీవితంలో స్థిరపడి ఉన్నతమైన జీవితంను పొందవచ్చుఅని విద్యార్థులకు తెలియచేసారు. నాగేశ్వరావు, నాగరాజు మాట్లాడుతూ.... విద్యార్థులకు వారి విలువైన సందేశాలను విద్యార్థులకు తెలియచేసి జీవితంలో ఉన్నతమైన స్థానానికి విద్యార్థులు చేరకోవాలని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి అరెస్టు అక్రమం

### - సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి ఆగ్రహం



**పామిడి-సూర్యవాస్తవం,జూలై 21:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజంపేట ఎంపీ పివి మిథున్ రెడ్డిపై కూటమి ప్రభుత్వం అరెస్టు తీవ్ర రాజకీయ కక్షల ఫలితమని పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి ఆరోపించారు. లిక్కర్ కేసు పేరుతో మిథున్ రెడ్డిని అరెస్ట్ చేయాలనే కుట్ర కూటమి ప్రభుత్వం రచిస్తోందని, ఇది పూర్తిగా అక్రమమని అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు బనాయడం కూటమి ప్రభుత్వానికి అలవాటైపోయింది. ప్రజల్లో కోల్పోయిన విశ్వాసాన్ని తిరిగి సంపాదించలేని పరిస్థితిలో చంద్రబాబు నాయుడు, లోకేష్ లాంటి నాయ కులు రాజకీయ కక్షలతో నేతలపై అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారు. పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజ కీ యంగా ఎదుర్కోలేకే ఈ తప్పుడు చర్యలు తీసు కుం టున్నారు. అని దిలీప్ రెడ్డి వ్యాఖ్యానించారు.సంక్షేమం మర్చిపోయి.. రాజకీయంగా వేధింపులు! ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టడంలో విఫలమైన కూటమి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలపై శ్రద్ధ పెట్టకుండా, విపక్ష నేతలపై అక్రమంగా కేసులు పెట్టే దిశగా పోతుందని దిలీప్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన 14 నెలల కాలంలో ఒక్క సంక్షేమ పథకం సక్రమంగా అమలుకాకపోవడం దుర దృష్టకరమన్నారు. తప్పుడు కేసులతో ఎవరినీ భయ పెట్టలేరు. ఈ కేసులు నిలబడేవి కావు. ఇవన్నీ కూటమి కుట్రలో భాగమే. మేము ఎలాంటి అక్రమాలకు భయపడేది లేదు. ప్రజలు వీటి వెనక ఉన్న అసలు నిజం తెలుసు కుంటారు. చివరికి చట్టపరంగా ఈ కుట్రలకు పాల్పడిన వారు శిక్ష అనుభవించక తప్పదు అని హెచ్చ రించారు. జగన్ హెచ్చరిక స్పష్టంగా ఉంది. దురుద్దేశ పూరితంగా తప్పుడు కేసులు పెట్టేవారికి శిక్ష తప్పదు! తప్పుడు కేసులతో పార్టీని నీరుగార్చాలన్న కుట్రలు తలపెట్టినా, ప్రజల్లో జగన్ పై ఉన్న నమ్మకాన్ని ఎవరూ కుదించలేరని, ఎవరైతే ఈ కుట్రలకు పాల్పడతారో వారిపై భవిష్యత్‌లో చట్టపరంగా చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.

## కూటమి పాలనలో నియంత్రణ లేని మద్యం అమ్మకాలు

### - వైసీపీ జిల్లా గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు, బాకే హాబీబుల్లా...



**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 21:** ప్రజలు మద్యం తాగడం మనిషి ఆరోగ్యానికి హానికరం, ప్రమాదకరం అని తెలిసినా కూటమి పాలనలో తెచ్చిన మద్యం పాలసీ వల్ల రాష్ట్రంలో లిక్కర్ వ్యాపారులు చాలామంది ప్రభుత్వ నిబంధనలు పాటించక అక్రమ బెల్టుషాపులు, పర్మిట్ రూములు ఎక్కడ బడితే అక్కడ ఏర్పాటు చేసుకొని విచ్చలవిడిగా మద్యం అమ్మకాలను చేసుకోవడం దానికి తగ్గట్టుగా ఇలాంటి అక్రమ అమ్మకాలను నియంత్రణ చేసే అధికారులు కూడా చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల మద్యం వ్యాపారం ఎలాంటి నిబంధనలు లేక సాగుతుంది అని తెలిపారు వైసీపీ జిల్లా గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు, బాకే హాబీబుల్లా. కూటమి ప్రభుత్వం తమ పాలనా వైఫల్యాల నుండి రాష్ట్ర ప్రజల దృష్టి మరల్చే కార్యక్రమంలో భాగంగానే గత జగన్ ప్రభుత్వ పాలనా విధానాల్లో తప్పులు జరిగినాయని వాటిపై ఎదో ఒక కొత్త తప్పుడు ఆరోపణలతో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లో ఉన్న బలమైన నాయకులపై అక్రమ కేసులు పెట్టడం వారిని అరెస్టులు చేయడం ఈ కూటమి ప్రభుత్వ దినచర్యగా మారిపోయింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మద్యం అమ్మకానికి తెచ్చిన పాలసీ వల్ల ఊరు వాడ లలో పుట్టుకొస్తున్నా అక్రమ మద్యం బెల్టుషాపులు, పర్మిట్ రూములు, వేళా పాళా లేని మద్యం అమ్మకాల వల్ల ముఖ్యంగా రాష్ట్రంలో మద్యం మత్తులో జరుగుతున్న నేరాల వల్ల శాంతి భద్రతల సమస్యలు రాష్ట్రప్రజలు ప్రతి దినం గమనిస్తున్నారు.

జగన్ పాలనలో మద్యం మాఫియా ను కట్టడి చేసేందుకు మద్యం అమ్మకాలు,బెల్టుషాపులు,పర్మిట్ రూములు లేకుండా చేసి ఒక క్రమ పద్ధతిలో మద్యం అమ్మకాలు నియంత్రణకై ప్రభుత్వమే అమ్మకాలు చేయుటకు తెచ్చిన పాలసీని తప్పు పట్టి ఆనాటి అమ్మకాల పై తప్పుడు ఆరోపణల కథనాలతో వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ లోని బలమైన నాయకులపై అక్రమ కేసులు పెట్టడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు, ఇచ్చిన హామీలు అమలు చేయక కాలయాపన చేస్తున్న కూటమి ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత ఒకపక్క మరోపక్క జగన్ మోహన్ రెడ్డిపై పెరిగిన నమ్మకం వల్ల ప్రజలలో వస్తున్న ప్రజాధారణ స్పష్టంగా కనిపిస్తున్నది దీనికి నిదర్శనంగా జగన్ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా అతని పర్యటనలపై ప్రభుత్వం ఎన్ని ఆంక్షలను విధించినా తండోపతండాలుగా జగన్‌ను చూసేటందుకు ప్రజలు హాజరు కావడం జగన్ నాయకత్వం పై ప్రజల్లో వస్తున్న నమ్మకం ప్రజా చైతన్యం చూసి ఈ కూటమి నాయకులు భయంతో ఎదో ఒక విధంగా జగన్మోహన్ రెడ్డి పై బురద చల్లే కార్యక్రమం చేయడం బలమైన నాయకులపై అక్రమ కేసులు పెట్టి వై ఎస్ ఆర్ పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేసే భాగంగానే ఈ అక్రమ అరెస్టులుని ప్రజలు గమనిస్తున్నారు, వై ఎస్ ఆర్ పార్టీ నాయకులపై ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసినా ఎన్ని కేసులు పెట్టినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదు ఇక పాలనాలో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వం పై బేజారు చెందిన రాష్ట్ర ప్రజలు భవిష్యత్తులో తప్పక కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేటందుకు సిద్ధంగా ఉన్నారు.

## దాచుకో, దోచుకో అన్నా

**రెండు సిద్ధాంతాలు వైసీపీకి బ్రాండెడ్ ఐటమ్స్**

### - మాజీ శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి ..రమేష్ రెడ్డి మాట్లాడిన మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి
### - గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కుప్పం పరిశీలకులు




**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూలై 21:** దాచుకో దోచుకో అన్న సిద్ధాంతం వైసిపి నాయకులకే దక్కిందని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు. సోమవారం నాడు ఆయన 103వ బూతు నందు సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో పాలొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పై గౌరవ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిపై మాజీ శాసనసభ్యులు రమేష్ కుమార్ రెడ్డి ..శ్రీకాంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు వ్యక్తిగతంగా విమర్శించడం మంచిది కాదని హితవు పలికారు మీరు ఏదైనా ఉంటే ప్రజా క్షేత్రంలో చూసుకోవాలని తెలిపారు మీరు చేసిన మోసాల వల్లే రాష్ట్రం మొత్తం మీద 164 సీట్లతో అఖండ మెజార్టీతో తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోకి వచ్చిందని రాయచోటి నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా రాయచోటి నియోజకవర్గం ప్రజలు వైసీపీ పాలనతో విరక్తి చెంది రాంప్రసాద్ రెడ్డి ని గెలిపించుకున్నారని అది చూసి ఓర్వలేక ఆయనకు మంత్రి పదవి ఇచ్చారని ఎలాగైనా తప్పుడు ప్రకటనలతో తప్పుడు మాటలతో పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని తెలిపారు ఎక్కడికి వెళ్లినా కూడా ఏ ఇంటికి వెళ్లినా కూడా ప్రజలు చంద్రబాబు నాయుడు ఒక దిక్సూచి కలిగిన నాయకుడని ఒక అనుభ వజ్ఞుడైన నాయకుడని ఆయన వల్లే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అటువంటి గొప్ప నాయకుడు చంద్రబాబు గారు ఒక్కరే అని తెలిపారు తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన గురించి మహిళలు బయటకు వచ్చి వారే స్వయానా చెబుతున్న కూడా వైసిపి నాయకులకు సిగ్గు రావడంలేదని తెలిపారు చేసిన అభివృద్ధి కళ్ళ కనబడుతుందని గతంలో వైసిపి వారు ఎటువంటి అభివృద్ధి చేయక చేసింది గోరంత అయితే కొండంత చెప్పుకుని ప్రచార ఆర్భాటాలు చేసుకున్నారే తప్ప ప్రజలకు న్యాయం చేసింది ఏమీ లేదని స్వయానా మహిళలే చెబుతున్నారని తెలిపారు ఇకనైనా వైసీపీ నాయకులకు చెప్పేది ఒక్కటే అభివృద్ధిని చూసి సహకరించండి ఓర్వలేక వ్యక్తిగత విషయాలు దూషించడం మానుకోండి తద్వారా ప్రజలలో అభాసపాలవుతారని తీవ్రంగా ఖండించారు గత ప్రభుత్వంలోని అవినీతితో ఎంతోమంది పేద ప్రజల భూములు లాక్కొని డీకేడీలను ఎన్ఓసీలు తెచ్చుకుని కోట్ల రూపాయలు గడిచింది మీ నాయకులు కాదా అని చెప్పి సూటిగా వైసిపి నాయకులకు ప్రశ్నించారు కేవలం ఒక్క సంవత్సరంలోనే మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు క్రిటికల్ కేర్ 50 పడకల విభాగాన్ని మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులు కూడా ప్రారంభమవుతాయని తెలిపారు నియోజకవర్గ మొత్తం మీద తాగునీటి కొరకు 275 పైచిలుకు బోర్లు వేసి వాటికి మోటార్లు బిగించి తద్వారా నీటిని సరఫరా చేయడం జరిగింది అని తెలిపారు గ్రామీణ ప్రాంతాల్లో గతుకులమైన రోడ్లను పునరుద్ధరించి నూతన రోడ్లను కూడా వేయడం జరిగింది అని తెలిపారు జలజీవన్ మిషన్ కింద 250 కోట్ల రూపాయలతో ఆరు మండలాల్లో ఉన్న 900 పల్లెలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు త్వరలో పనులు ప్రారంభ మవుతాయని తెలిపారు. గత ప్రభుత్వంలో మూసివేసిన రెండు అన్న క్యాంటీన్ లను కూడా పునరుద్ధరించి పేదలకు రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందని తెలిపారు గత ప్రభుత్వంలో చేసిన అప్పులు ఒకపక్క తీర్చుకుంటూ మరొక ప్రక్క అభివృద్ధి సంక్షేమం గురించి ఆలోచిస్తూ ముందుకెళ్తుంటే వైసిపి నాయకులు ఓర్వలేక చేస్తున్న ఆరోపణలు మంచివి కావని హితవు పలికారు .లేకుంటే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని తెలిపారు .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమావాస్య రెడ్డయ్య ఖాదర్ మొహిదీన్ రోఫా ఇలాహి షరీఫ్ పజిల్ హైదర్ అబ్దుల్ రెహామాన్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**
**- అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్**

**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూలై 21:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు.రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ..... ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యా లయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతంపరిష్కరి ంచాలన్నారు. ఇప్పటికే పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను



పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు

లక్కిరెడ్డిపల్లి మండలం కాకులవరం గ్రామానికి చెందిన సుమలత తాను అంగన్వాడి సహాయకురాలిగా పని చేస్తున్నానని తనకు తల్లికి వందనం నగదు రాలేదని నగదు వచ్చేలా చూడగలరని జిల్లా కలెక్టర్కు విన్నవిం చుకున్నారు. నందలూరు మండలం పాటూరు గ్రామ పంచాయతీకి చెందిన నరసింహులు తాను పల్లె పండుగ కార్యక్రమంలో రహదారి నిర్మాణం చేశానని తనకు రావలసిన నగదు ఇంతవరకు రాలేదని నగదు తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. - కేవీ పల్లి మండలానికి చెందిన భాష తనకు రెండు కాళ్లు లేవని, పేద వాడినని త్రిచక్ర వాహనాన్ని తనకు ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.




# పేదల కాలనీలో... సమస్యల వెల్లువ

**- సమస్యలు పరిష్కరించండి : సిపిఐ**



**పత్తికొండ టౌన్- సూర్య వాస్తవం, జూలై 21:**పత్తికొండ పట్ట ణం శివారు ప్రాంతంలో ఉన్న వికే ఆదినారాయణ రెడ్డి నగర్ లో సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యు కారుమంచి, పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు, కాలనీలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో 15 సంవత్సరాల కిందట ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ఇంటి స్థలాల కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూపోరాటం చేసి నిరుపేదలకు స్థలాలు ఇచ్చి ఆ కాలనీ ఏర్పాటు చేయడం జరిగింది ఆ కాలనీలో దాదాపు 120 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి .గత నెల జనవరి 30వ తేదీన గ్రామపంచాయతీ అధికారులకు సర్వసభ సమావేశంలో కూడా వినతి పత్రం ఇచ్చిన అధికారులు ఆ కాలనీ సమస్యల పరిష్కారానికి ఏ ఒక్క అధికారి కూడా ఆ కాలనీ వైపు కన్నెత్తి చూడకపోవడం బాధాకరం కావున సంబంధిత అధికారులు ఇప్పుడైనా స్పందించి కాలనీలో సీసీ రోడ్లు డ్రైనేజ్ కాలువలు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో ఆ కాలనీ వాసులందరితో కలిసి ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో వీకే నగర్ శాఖ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నివాస గృహాలపై ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు

**- భయాందోళనలో గ్రామ ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు**

**చిట్వేలి -సూర్య వాస్తవం, జూలై 21:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఆ గ్రామంలోని ప్రజల పాలిట శాపం అయింది సమస్యలపై మండల విద్యుత్ శాఖ అధికారి తక్షణమే స్పందించే లక్షణం ఉన్నప్పటికీ గ్రామస్థాయి అధికారులు పనితీరు వల్ల విద్యుత్శాఖపై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి చిట్వేలి మండలం గట్టుమీద పల్లి గ్రామంలో ప్రజలు నివాసం ఉన్న వారి గృహాల పైనే కరెంటు వైర్లు వెళుతూ ఉన్నప్పటికీ అవి తొలగించే పాపాన అధికారులు పోలేదు కారణం ఏంటో తెలియదు కానీ ఆ కుటుంబంలో ఉన్న కు టుం బసభ్యులు అనుక్షణం భయాందోళనతో నరక యాతన అనుభవిస్తున్నారు అసలే రాబోవు వర్షాకాలంలో ఎలాంటి ప్రమాదం ముంచుకొస్తుందో అని వారిలో ఆందోళన ఎక్కువవుతున్నది అనేకసార్లు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకుపోతున్నప్పటికీ కూడా నవ్విపోదురు గాక నాకేంటి అని చందన ఉన్నారే తప్ప సమస్య పరిష్కారంలో చొరవ చూపడం లేదని ఒకవేళ ఏదైనా



ప్రమాదం జరిగితే ఆ ప్రమాదానికి సంబంధిత అధికారులు బాధ్యత తీసుకుంటారా అని ఆ గ్రామ ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు ఇటీవల చిట్వేలి మండలంలో కొన్ని శాఖల అధికారులు ప్రమాదాల జరిగితేనే కానీ చర్యలు తీసుకోవడం లేదు కొత్తపల్లి దగ్గర ప్రమాదం జరిగిన వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినారు రాపూరు రోడ్డు ఫారెస్ట్ చెక్ పోస్ట్ దగ్గర దగ్గర స్పీడ్ బ్రేకర్లు వేశారు మార్కింగ్ మర్చిపోయారు వర్షాకాలంలో సరిహద్దు ప్రాంతం నుండి రాత్రిపూట వేగంతో వస్తున్న వాహనాలు అదుపుతప్పి చాలా ప్రమాదాలు జరిగాయి ప్రనా నష్టం జరగలేదు ఇక్కడ అధికారులు చర్యలు తీసుకోవాలంటే ప్రాణనష్టం జరగవలసినదేనా అని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు ఇలాంటి కోవలోకి విద్యుత్ శాఖ అధికారులు కూడా వస్తారా రారా అని వేచి చూడాలి



## ప్రజల దృష్టిని మరల్చేందుకే
# మిథున్ రెడ్డి అక్రమ అరెస్ట్

**- వైసీపీ సీనియర్ నాయకులు సింగం క్రిష్ణారెడ్డి**



**సిద్దవటం - సూర్యవాస్తవం, జూలై 21:** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల దృష్టిని మరల్చేందుకే మిథున్ రెడ్డి ని అక్రమంగా అరెస్ట్ చేశారని సిద్దవటం మండల వైసీపీ సీనియర్ నాయకులు సింగం క్రిష్ణారెడ్డి ఆరోపించారు. మండలంలోని టక్కోలు లో సోమవారం ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో నూతన వరవడిని సృష్టించి ఒక బలమైన మహాశక్తిగా ఎదిగిన జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఒక్కటి కూడా అమలు చేయకుండా రెడ్ బుక్ అంటూ వైసీపీ నాయకులే లక్ష్యంగా అక్రమ అరెస్ట్ లు చేస్తున్నారన్నారు. తాజాగా ఎటువంటి ఆధారాలు లేని మద్యం కేసులో ఎటువంటి సంబంధంలేని రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిపై కేసులు పెట్టి వేధిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో మీ తీరు మార్చుకోకపోతే ఇంకా మీ అసమర్థతను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి మిమ్మల్ని దోషులుగా నిలబెడతామని ఆయన ఆరోపించారు.

## రైతుల సంక్షేమం కోసం
# పీఎం ప్రణామ్ స్కీమ్

**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**



**అన్నమయ్య బ్యూరో -సూర్య వాస్తవం, జూలై 21:**రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం ప్రణామ్ స్కీమ్ ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజీఆర్ఎస్ హాలులో పచ్చిరొట్ట జీవన ఎరువుల గోడపత్రికను జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జిల్లా వ్యవసాయ అధికారి జి. శివ నారాయణలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పీఎం ప్రణామ్ స్కీమ్ ద్వారా బయో ఎరువులు, సేంద్రీయ ఎరువులతో కలిపి ఎరువుల సమతుల్య వినియోగాన్ని ప్రోత్సహించడమే ప్రధాన లక్ష్యమన్నారు. పథకం ద్వారా కృత్రిమ మరియు రసాయన ఎరువులను వినియోగాన్ని తగ్గించి సేంద్రియ మరియు జీవన ఎరువులు వాడకాన్ని పెంచడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. తద్వారా ఆరోగ్యమైన నేలతో పాటు సారం మరియు పోషకాల లభ్యత పెరిగి నాణ్యమైన పంట దిగబడి వస్తుందని కలెక్టర్ తెలిపారు.ఎరువులకు అయ్యే ఖర్చు 25% కూడా తగ్గించుకోవచ్చన్నారు. వర్షానికి ముందే పచ్చి రొట్ట పొడి విత్తనాలు చల్లుకోవడం వల్ల వర్షం పడిన తర్వాత పంట మొలకెత్తడంతో పాటు నేల సారం పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. నత్రజని సంబంధిత జీవన ఎరువు రైజోబియం, అజటోబ్యాక్టర్ అజోస్పైరిల్లం మరియు భాస్వరం సంబంధిత జీవన ఎరువు ఫాస్పరస్ సాల్యూబులైజింగ్ బ్యాక్టీరియా, పొటాషియం రిలీజింగ్ బ్యాక్టీరియా వాడటం వలన మొక్కకి పోషకాల లభ్యత పెరుగుతుందని కలెక్టర్ సూచించారు.

## వైసీపీ నేతలు
# విమర్శించే ఆపార్టీ గల్లంతైంది

**- రాయచోటి టీడీపీ పట్టణ అధ్యక్షులు బోనుమల ఖాదర్ వలి**



**రాయచోటి, సూర్య వాస్తవం,జూలై 21:** గతంలో జగన్ మోహన్ రెడ్డి టీం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వారి కుటుంబ సభ్యులను వ్యక్తి గతంగా దుషించి ఆంధ్రప్రదేశ్ లో మీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్రెస్స్ గలంతు అయిందని తెలుగుదేశం పార్టీ రాయచోటి పట్టణ అధ్యక్షుడు బోనుమల ఖాదర్ వలి అన్నారు. మంత్రి మండిపల్లి పై మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి చేసిన వాక్యాలను ఖండిస్తూ తన కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసిన ఖాదర్ వలీ మాట్లాడుతూ రమేష్ రెడ్డి ప్రతిపక్ష పాత్ర పోషించడం మరిచి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేక, సహించలేక విమర్శించడం మీ హుందాతనానికి తగదు అన్నారు. జగన్ మోహన్ రెడ్డి మెహెర్బని కోసం దూషణలు చేయడం సరైన పద్ధతి కాదు. మీకు గతంలో 1 సారి ఎంపీ గా నాలుగుసార్లు ఎమ్మెల్యే గా టికెట్లు ఇచ్చి పార్టీ ఆదరించింది ఒక్కసారి టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారిపోతారా అప్పుడు రాయచోటిలో టీడీపీ పాలకొండ రాయుడు రాయుడు టికెట్ ఇవ్వకపోతే పార్టీ మారలేదు కదా మీరు వారం కిందట ఒక మీటింగ్ లో శ్రీకాంత్ రెడ్డి ని మంచి మెజారిటీ తో గెలిపించ్చులని అని చెబుతున్నారు. సొంత అన్న తమ్ముడిని కుటంబసభ్యులకు గాలికి వదిలేసినా వ్యక్తి శ్రీకాంత్ రెడ్డి. అటువంటి వ్యక్తి వైస్సార్సీపీ కార్యకర్తలను న్యాయం చేస్తారా ఒక్కో గ్రామానికి ఒక్కో వార్డుకు పదీ మందిని వాడుకొని వారిలో ఒకరికి కలవకుండా వాళ్ళ మధ్య వీభేదాలు సృష్టించి వాడుకొనే వ్యక్తిత్వం శ్రీకాంత్ రెడ్డి దీ అని చెప్పారు. ఐదు సంవత్సరాలు మీ అధ్యక్షుతన భారీ దోపిడీ జరిగింది. ఇప్పుడు ప్రభుత్వం మారగానే మీలాగా మేము దోపిడీ చేస్తున్నాము అని మీరు భ్రమలోఉన్నట్టున్నారు . ఇక రౌడీయిజానికి విషయానికి వస్తే గతంలో మున్సిపల్ ఎలక్షన్ లో శ్రీకాంత్ రెడ్డి 34 వార్డులకు నామినేషన్ లు వేయడానికి టీడీపీ నాయకులు వస్తే వాళ్లను కొట్టి తరిమెసినారు.3 వార్డులకు ఎలక్షన్ జరిగితే నేను. నా భార్య.మా అమ్మ. పోటీ చేసినారు ఎలక్షన్ రోజు ఆడవాళ్లు అని కూడా చూడకుండా వాళ్ళను ఏడిపించి కింద కూర్చోపెట్టి ఎన్నో అవమానాలకు గురి చేసి ఏడిపించిన విషయం ఇదంతా ప్రజలు మర్చిపోతారా శ్రీకాంత్ రెడ్డిని అని ఈ సందర్భంగా ఆయన గత సంఘటన గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో కొట్టె చలపతి, ఎక్స్ కౌన్సిలర్ జిల్లాన్ బాష ఎక్స్ సర్పంచ్ , డిస్టిక్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ జూల్ ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

# మాధవరంలో మూడు రోజులుగా తాగునీటి సమస్య



**సిద్ధవటం - సూర్యవాస్తవం, జూలై 21 :**గత మూడు రోజులుగా మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురం, వెంకటేశ్వరాపురం, రామకృష్ణాపురం గ్రామాలలో తమకు త్రాగునీరు రావడం లేదని సోమవారం మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం త్రాగునీటిని కొనుగోలు చేసుకుని త్రాగుతున్నామని త్రాగునీటి సమస్య పరిష్కారం చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు సిద్ధవటం పెన్నానది నుండి వచ్చే త్రాగునీరు మూడు రోజులుగా రావడం లేదని మహిళలు ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. త్రాగునీరు సమస్యను పరిష్కరించకపోతే గ్రామ సచివాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. త్రాగునీటి సమస్యపై ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గురు ప్రసాద్ వివరణ కోరగా మాధవరం గ్రామానికి వెళ్లే మంచినీటి పైపు సిద్ధవటం బ్రిడ్జి సమీప ప్రాంతంలో పంట పొలాల్లో దెబ్బతినిందని సమస్య పరిష్కారం కోసం మరమత్తులు చేస్తున్నామని త్రాగునీరు మంగళవారం నుండి అందిస్తామని అన్నారు.

# నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన

**పామిడి -సూర్య వాస్తవం, జూలై 21:** అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం పామిడి బిజెపి మండల అధ్యక్షుడు అంజి నాయక్ ఆధ్వర్యంలో పామిడి పట్టణంలో వార్డు వార్డులకు తిరుగుతూ నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి మారినప్పటికీ రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ఇచ్చిన నిధుల గురించి ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి ఒక్కరికి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చౌహాన్ అంజి నాయక్ జిల్లా కార్యదర్శి నారాయణ రెడ్డి రాష్ట్ర నాయకులు రంగరాజు మండల ప్రధాన కార్యదర్శి ఎం కె కుమారస్వామి ఉపాధ్యక్షులు మల్లికార్జున చారి కార్యదర్శి బోయలక్ష్మి . పూజారి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.





# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- మరోసారి సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా నా కుమార్తె నెలవల విజయశ్రీకి అవకాశం కల్పించాలి**

**- ఎప్పుడు ఎవరికీ ఎలాంటి అవసరం వచ్చిన నేరుగా మీరు ఎమ్మెల్యేని కలవవచ్చు.: మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం**

**- నియోజకవర్గంలో ప్రజలకు ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చిన నేరుగా నన్ను కలవండి : ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ**

**నాయుడుపేట - సూర్య వాస్తవం,జూలై 21:** ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ అన్నారు. సోమవారం నాయుడుపేట మండలంలోని అన్నమేడు, కూచివాడ,కాపులూరు,వేము గుంటపాలెం, మర్లపల్లి గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల వివరాలను తెలియజేస్తూ ముద్రి ంచిన కర పత్రాలను పంపిణీ చేశారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మాజీ జడ్పీటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్,తెలుగుదేశం పార్టీ నాయకులు పార్థసారథి,అశోక్ రెడ్డి,విజయ్ కుమార్ నాయుడు, దారా అంకయ్య,సిద్ధవరం రవి వర్మ,పిగిలాం చెంగయ్య, అరుసూరు వెంకటేశ్వర్లు,బత్తిన వెంకటేశ్వర్లు, పిగిలాంనాగరాజు, బుజ్జి రెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆటోను ఢీకొట్టిన స్కూల్ బస్సు

**- పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలు...**







**మదనపల్లె - సూర్య వాస్తవం ,జూలై 21:** కురబలకోట మండలం, ముదివేడు క్రాస్‌లో సోమవారం సాయంత్రం విశ్వం స్కూలు బస్ మోడల్ స్కూల్ పిల్లలను తరలిస్తున్న ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముదివేడు మోడల్ స్కూల్ విద్యార్థులు పలువురు తీవ్రంగా గాయపడ్డారు. సిఐ సత్యనారాయణ కథనం.. విశ్వం స్కూల్ బస్ ముదివేడు క్రాస్ వద్దకు రాగానే ఆటోను బస్ డీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడిన శివమణి, పల్లవి, లహరి, కేశవ, యశ్వంత్, మంజుల తదితరులను కురబలకోట108 పైలెట్ మస్తాన్, ఈఎంటి బావాజాన్ లు హుటా హుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న తంబళ్లపల్లె టిడిపి పరిశీలకులు కార్వాన్ మల్లికార్జున నాయుడు, వై జి సూరి, రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ ఆసుపత్రి వద్దకు చేరుకుని అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న పిల్లలని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. దీంతో ప్రాణాపాయం తప్పిందని విద్యార్థుల తల్లి దండ్రులు తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముదివేదిఎస్ఐ దిలీప్ కుమార్ తెలిపారు.

# అక్రమ నిర్భందాలకు భయపడం

**- పసలూరి ఓబిలేసు**

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 21:** రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలు నొక్కడానికి వైసిపి నాయకులను అక్రమ కేసులు, అరె స్టులు, గృహనిర్భందాలకు పాల్పడు తోందని వైసిపి ఎస్సీ సెల్ అర్బన్ నియోజక వర్గం అధ్యక్షులు పసలూరి ఓబిలేసు వాపోయారు. పసలూరి ఓబిలేసు ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు త్రీ టౌన్ పోలీసులు గృహనిర్భంధం చేశారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం స్థానిక వైసిపి నాయకులతో కలిసి ఓబిలేసు స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మరల్చడాని డైవర్శన్ రాజకీయలు చేస్తోందన్నారు. అందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా వైసిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారన్నారు. అదే విధంగా దళిత మహిళలకు రక్షణ కరువైందన్నారు. ఏడుగుర్రాలపల్లి దళిత మైనర్ బాలిక పాశవికంగా అత్యాచారానికి గురై గర్భం దాల్చి, ప్రవించిన నేపథ్యంలో తల్లి బిడ్డల ఆరోగ్య వివరాలు బులెటిన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఏడుగుర్రాలపల్లిలో ఫాస్ట ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేల చర్యలు తీసుకోవాలన్నారు. హెూమ్ మంత్రి పర్యటనకు వచ్చి కనీసం బాధిత మైనర్ బాలికను పరామర్శించకపోలడం అన్యాయమన్నారు.ఇప్పటికైనా అక్రమ అరెస్టులు, గృహనిర్భంధాలు మానుకుని హామీలు అమలు చేయాలన్నారు. అక్రమ అరెస్టు, కేసులకు భయపడమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి లక్ష్మీనరసమ్మ , లీలమ్మ, సీనియర్ నాయకులు రహీమ్, సురేంద్ర, రాజేస్, జగపతిబాబు, నాగభూషణ పాల్గొన్నారు.



# పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కారం

**- కలెక్టర్‌కు అభినందనలు తెలిపిన విద్యార్థులు**





**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం, జూలై 21:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీ 4 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అన్నమయ్య వారి ఆదేశాల మేరకు గత వారం నుండి ప్రతి ఒక్క హాస్టల్‌లో అధికారులందరూ తనిఖీ చేస్తూ అక్కడ సమస్యలని తెలుసుకొని రెండురోజుల క్రితం సమావేశంలో ఆ సమస్యల పైన కలెక్టర్‌కి నివేదించిన నివేదిక మేరకు వారి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లా ఆంధ్ర ప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఫర్ గర్ల్స్ కస్బ గొల్లపల్లి గ్రామం రాయచోటి మండలంలో ఎప్పటినుంచో ఉన్న తాగునీటి సమస్య, మోటర్ ఇబ్బందితో సంపుకు నీరు చేరక బాత్రూంకు నీరు అందక ఉన్న సమస్యని కొత్త మోటర్ బిగించి పరిష్కారం చూపించడం జరిగినది అందుకు హాస్టల్లోని విద్యార్థులు అందరూ కూడా హర్ష వ్యక్త పరిచారు వారు కలెక్టర్‌కి సమస్య తెలిపిన వెంటనే పరిష్కారం చూపినందుకు అభినందనలు తెలియజేశారు.

# ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్ట్

**- వీరిలో నలుగురు మైనర్లు - రూ .19 లక్షల విలువచేసే 19 ద్విచక్ర వాహనాలు, లగేజ్ ఆటో స్వాధీనం**

**- అభినందించిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం క్రైం - సూర్య వాస్తవం, జూలై 21:** అనంతపురం నగరంతో పాటు ధర్మవరం, నల్లచెరువు తదితర ప్రాంతాల్లో బైక్ చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర బైక్ దొంగలు రెండవ పట్టణ పోలీసులకు పట్టుబడ్డారు.అనంతపురం పట్టణంలో స్థానిక రెండవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో అర్బన్ డీఎస్పీ శ్రీనివాసరావు వివరాలు వెల్లడించారు. సోమవారం నాడు రెండవ పట్టణ ఎస్సై రుషీంద్ర బాబు తన సిబ్బందితో నాయక్ నగర్ రైల్వే గేట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ప్రసన్నపల్లి రైల్వే స్టేషన్ వైపు నుండి ఒక లగేజ్ ఆటో లో ఏడుగురు అనుమానాస్పద వ్యక్తులు బైనేని యతేంద్ర, జోగిశెట్టి యోగేశ్వర్, యశ్వంత్ కుమార్ మరో నలుగురు మైనర్లను పట్టుకుని విచారించడంతో ఆ ఏడుగురు వ్యక్తులు జల్సా ఒక అలవాటు పడి అనంతపురం రెండవ పట్టణ నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని 19 మోటారు సైకిళ్ళు చోరీకి పాల్పడినట్లు నిందితులు ఒప్పుకున్నారు. రికవరీ చేసిన మోటార్ సైకిళ్లు, లగేజ్ ఆటో విలువ సుమారు 19 లక్షల రూపాయలు ఉంటుందని అనంతపురం అర్బన్ డిఎస్పి విలేకరుల సమావేశంలో తెలిపారు.

**జిల్లా ఎస్పీ నుండి ప్రశంస:** మోటార్ సైకిల్స్ ను , ఆటొ ను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను అందరినీ జిల్లా ఎస్పీ జగదీష్ ప్రత్యేకంగా అభినందించారు ఎస్పి అభినందించిన వారిలో, అనంతపురము అర్బన్ డీఎస్పీ శ్రీ. వి.శ్రీనివాస రావు గారు, అనంతపురము 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, యస్ .ఐ సి.రుషేంద్ర బాబు, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్ రావు, జె.అమరేశ్వర రావు, పోలీసు కానిస్టేబుల్స్ జి.సుధాకర్, టి.అంజన్ కుమార్, వి.రామాంజినేయులు, బి.వన్నూరు స్వామి, శేఖర్ జి.షాషావలి , డి.రామకృష్ణ, పి.జి. సురేశ్, హెూమ్ గార్డ్ షేక్షావలి ఉన్నారు.ఈ కార్యక్రమంలో అనంతపురము అర్బన్ డీఎస్పీ శ్రీనివాస రావు, అనంతపురము 2 టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, యస్ .ఐ సి.రుషేంద్ర బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బ్యాటరీ బైక్ అంటేనే భయం భయం

**- అనేక ప్రాంతాలలో దగ్ధమవుతున్న బ్యాటరీ బైకులు**

**- నాయుడుపేటలో కూడా ఎలక్ట్రికల్ బైక్ దగ్ధం అయితే ఎలాంటి ప్రమాదం జరగలేదు.**

**- ఎలక్ట్రికల్ బైక్ పూర్తిగా దగ్ధం మంటలు చెలరేగటంతో స్థానిక ప్రజలు భయం గా పరుగులు**



నాయుడుపేట - సూర్య వాస్తవం ,జూలై **21:** నాయుడుపేట పట్టణంలోని ఎమ్మార్ టైలర్స్ వీధిలో సోమవారం ఓ ఎలక్ట్రికల్ బైక్ దగ్ధ మయింది. వెంకటేష్ ఎమ్మార్ టైలర్స్ వీధిలోని తన దుకాణం ముందు ఎలక్ట్రికల్ బైక్ నిలిపి దుకాణంలో పనిచేసు కుంటున్నాడు.హఠాత్తుగా ఎలక్ట్రికల్ బైక్ నుండి మంటలు వ్యాపించి బైక్ పూర్తిగా దగ్ధమైంది. స్థానిక వ్యాపారస్తులు ప్రజలు భయం గా పరుగులు తీశారు.

# జీవో నెంబర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలి

**- మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు**

**సిఐటియు ఆధ్వర్యంలో పురవీధుల్లో అర్ధనగ్న ప్రదర్శన**



**నాయుడుపేట- సూర్య వాస్తవం , జూలై 21:** తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపల్ పరిధిలో ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నంబర్ 36 ప్రకారం వేతనాలు చివరించాలని మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వడ్డీపల్లి చంగయ్య డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా 9వ రోజు అయిన సోమవారం నాయుడుపేట పట్టణంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో పురవీధుల్లో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు. ఇంజనీరింగ్ కార్మికుల సమ్మెకు అంగన్వాడి, ఆశ,మధ్యాహ్న భోజన కార్మికులు, యుటిఎఫ్ ఆవాజ్, నాయకులు మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయుడుపేట మండల కార్యదర్శి ఎస్ ముకుంద, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

# పత్తికొండలో గణేష్ ఉత్సవాలు

# - 5 రోజులు చేసే విధంగా తీర్మాణం

**-వినాయకుల మండపాల దగ్గర సీసీ కెమెరాలు తప్పనిసరి**

**- అల్లర్లకు తావు లేకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి**

**-విశ్వ హిందూ పరిషత్, గణేష్ ఉత్సవ కమిటీ**



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం, జూలై 21:** పత్తికొండ పట్టణంలో స్థానిక విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షులు వీర్రాజు అధ్యక్షతన కన్యకా పరమేశ్వరి గుడిలో సోమవారం నాడు ఆర్ఎస్ఎస్, గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్, గోరంట్ల రమణ, గోవర్ధన్ , వీర్రాజు మాట్లాడుతూ .... ఏ పూజా కార్యక్రమం చేపట్టిన మొట్టమొదట వినాయకుడి పూజ కార్యక్రమంతో ప్రారంభించడం మన సంప్రదాయమని తెలిపారు. అటువంటి విశిష్టత కలిగినటువంటి వినాయకుడి పండుగను పత్తికొండ పట్టణ ప్రజలందరూ సంతోషంగా అంగరంగ వైభవంగా ఐదు రోజులు జరుపుకోవాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు. అందులో భాగంగా పత్తికొండ పట్టణంలో ఉన్నటువంటి యూత్ కమిటీలు పలు దఫాలుగా మమ్మల్ని కలిసి కోరారున్నారు.

ఈసారి గణేష్ ఉత్సవాలు ఐదు రోజులు జరపాలని నిర్ణయిం చామని అందుకు ప్రతి ఒక్కరు వినాయకుల మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని కోరారు. అదేవిధంగా భక్తుశ్రద్ధలతో వినాయక చవితి నిర్వహించాలని ఎక్కడ కూడా అల్లర్లకు పాల్పడకూడదని తీవ్రంగా హెచ్చరించారు . పోలీస్ అధికారులకు సహకరించాలని కోరారు.మండపాల వద్ద ఏదైనా సమస్య తలెత్తినచో కమిటీ వారిదే పూర్తి బాధ్యత అని గుర్తించాలన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో అల్లర్లు లేకుండా గణేష్ నవరాత్రుల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్న లింగయ్య బీటి పవన్, బాలు ,మధు, సతీష్ ,ధర్మతేజ, వీరేంద్ర గౌడ్ , వినయ్ గౌడ్, మురళి తదితరులు పాల్గొన్నారు.



SRI GANESH MAHOTSAVA KENDRA SAMITHI
Vinayaka Ghat, KURNOOL.
Honorary President - Sri P. V. PARTHASARADHI, MLA, Adoni.
President: B. VENUGOPAL | General Secretary: GORANTLA RAMANA | Organizing Secretary: Dr. M.NAGA PHANI SASTRY | City President: S.RANGA SWAMY | City General Secretary: C.V.GIRIRAJ VERMA
To
The Superintendent of Police,
Kurnool.
Date : 13-07-2025
Sir,
Sub: Details of Sri Vinayaka Mandapas installaion and immersion (Nimajjanam) in Kurnool Town and Kurnool district - Information - reg.



## రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి



**చెన్నూరు-సూర్య వాస్తవం, జూలై, 21:** జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు, పి చంద్ర నాయక్ సోమవారం చెన్నూరు రైతు సేవా కేంద్రం ను ఆకస్మిక తనిఖీ చేసి యూరియా స్టాక్ ను పరిశీలించడం జరిగింది.అలాగే రైతులకు యూరియాను సరఫరా చేయడం జరిగింది. రైతులతో మాట్లాడుతూ రైతులు అవసరం అయినా దానికంటే యూరియాని ఎక్కువ వేస్తున్నారని దాని వలన భూసారం దెబ్బతింటుందని ఖరీఫ్లో రైతులు ఎకరాకు యూరియా 100 కేజీలు మూడు దఫాలుగా వేసుకుంటే సరిపోతుందని దుక్కి లో పోటాష్ ఎరువు ను తప్పనిసరిగా వేసుకోవాలని తెలియజేశారు తగినంత యూరియా నిల్వలు జిల్లా లో ఉన్నాయని రైతు సేవా కేంద్రం కి సరఫరా చేస్తామని రైతులు యూరియా గురించి ఆందోళన చెందవద్దని తెలియజేశారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి ఎస్ గోవర్ధన్ మండల వ్యవసాయ అధికారి కే శ్రీదేవి గ్రామ వ్యవసాయ సహాయకురాలు రెడ్డి నాగేశ్వరి హార్టికల్చర్ ఎంపిఈఓ లక్ష్మీదేవి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బేపారి ముహమ్మద్ ఖాన్‌ను ఫోన్‌లో పరామర్శించిన మాజీ సీఎం జగన్



**రాయచోటి-సూర్య వాస్తవం, జులై 21:** గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ మృతి చెందిన ముఖ్య మైనార్టీ నాయకులు పెద్దాయనాబేపారి బషీర్ ఖాన్ మరణించిన విషయం వైసీపీ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే బషీర్ ఖాన్ తనయుడు వైసిపి జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ ఖాన్‌ను సోమవారం ఉదయం ఫోన్ చేసి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరిచినట్లు ముహమ్మద్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫోన్ లో మొహమ్మద్ తో మాట్లాడుతూ ...బేపారి బషీర్ ఖాన్ తమ తండ్రి రాజశేఖర్ రెడ్డి హయం నుండి కూడా తమ కుటుంబానికి వెంట ఉన్నట్టు జగన్ గుర్తు చేశారని, రాయచోటిలో గొప్ప మైనార్టీ నాయకుడిని కోల్పోయామని విచారాన్ని వ్యక్తం చేసినట్లు మీరు మీ కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని,పార్టీ అన్ని విధాల అండగా ఉంటుందని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారని వ్యాపారి మహమ్మద్ ఖాన్ తెలిపారు.

## దళిత వాడలో సమస్యల వెల్లువ

**- చెరువులను తలపిస్తున్న వీధులు - పట్టించుకోని పాలకులు**

**- అధికారులు, నాయకుల నిర్లక్ష్యమా..? లేక దళితులంటే అలుసా**

**- వీధులలో కనబడని క్లోరినేషన్**





**పెళ్ళకూరు - సూర్య వాస్తవం, జూలై 21:** తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం నెలబల్లి గ్రామ పంచాయతీలోని టెంకాయతోపు గ్రామం 71 వ జాతీయ రహదారి పక్కనే కలదు. రోడ్డు విస్తరణ భాగంలో నీరు పోయేదానికి కాలువ ఏర్పాటు చేయకపోవడంతో వీధులు చెరువులను తలపిస్తున్నాయి. దీని కారణంగా ఇంటి నుంచి బయటకు రాలేని పరిస్థితిలో ప్రజలు ఉన్నారు. గత కొంతకాలంగా గ్రామస్తులు అధికారులు, పాలకులు దృష్టికి తీసుకుపోగా హైవే వాళ్లు నిర్లక్ష్యం వ్యవహరించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితిలో ఉన్నారు. చిన్నపాటి వర్షానికి కూడా వీధులు చెరువులను తలపిస్తున్నాయి. కూటమి నాయకులైన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో వస్తున్న నాయకులు ఈ దుస్థితి గ్రహించి రోడ్లు ఎత్తు పెంచి సిమెంట్ రోడ్లు వేసి డ్రైనేజీ లు ఏర్పాటు చేసి తమ జీవన జీవన పరిస్థితులు మార్పు తీసుకొస్తారని టెంకాయ తోపు ప్రజల ఆశగా ఎదురుచూస్తున్నారు. గత తుఫాను సమయంలో ఇలాగే నీరు నిలువ ఉండి పిల్లలు, పెద్దలు విష జ్వరాల బారిన పడ్డారు అని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం వస్తుడం తో మరలా అదే పరిస్థితి వస్తుందని గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# రాష్ట్రంలో సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేయాలి


**- పులివెందుల, కడప జిల్లా, ముఖ్య మంత్రి పదవి పరువు తీసిన జగన్**

**- డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి**



**వేంపల్లి - సూర్య వాస్తవం, జూలై 21:** సుపరి పాలన పట్ల,ప్రజా సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాష్ట్రంలో సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేయాలని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మద్యం కుంభకోణంలో వెలుగు చూస్తున్న విషయాల ద్వారా జగన్ పులివెందుల పరువు, కడప జిల్లాపరువు తీశాడని,ముఖ్యమంత్రి పదవికి కళంకం తెచ్చాడని ఆవేదన వెలిబుచ్చారు.త్రాగుబోతుల రక్తంతో ప్రభు త్వాలను నడపాలని, రాజకీయాలు చేయాలని అనుకోవడం సిగ్గు చేటు. మండలానికి 4 మద్యం షాపులు, 40 బెల్ట్ షాపులుగా మద్యం పాలసీ తయారయింది.తల్లికి వందనం,తదితర సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వం ఇస్తున్న సొమ్ము తిరిగి మద్యం షాపులకు చేరుతోంది. త్రాగుడు మన సంస్కృతికి వ్యతిరేకం.సప్త వ్యసనాలలో త్రాగుడు ఒకటని మహా భారతంలో విదుర దేవుడు చెప్పాడు.కల్లు మానండోయ్ కళ్ళు తెరవండోయ్ అన్నాడు మహాత్ముడు.భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 47 కు వ్యతిరేకం. త్రాగుడు వ్యక్తికి, కుటుంబానికి, ప్రభుత్వానికి, సమాజానికి నష్టం.ప్రతి నేరం వెనుక త్రాగుడు ఉంటుంది. మద్యపాన నిషేధం అమలు సాధ్యం కాదు,ప్రభుత్వాలకు నిధుల కొరత ఏర్పడుతుంది అని చెప్పడం లో వాస్తవం లేదు.గుజరాత్,బీహార్,మిజోరాం,నాగాలాండ్,లక్ష దీవులు సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేస్తున్నాయి. మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది.తద్వారా స్టేట్ జీఎస్టీ పెరుగుతుంది. గుజరాత్ లో రాష్ట్ర సొంత రెవెన్యూ రాబడి లో స్టేట్ జీఎస్టీ 48 శాతం,కాగా ఆంధ్ర ప్రదేశ్ లో కేవలం 11.40 శాతం మాత్రమే.కారణం త్రాగుడు వలన కొనుగోలు శక్తి మన రాష్ట్రంలో తగ్గింది.సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేస్తే కొందరు రాజకీయ నాయకులకు మాత్రమే నష్టం. మద్యం కుంభకోణాలు జరగ కుండా ఉండాలంటే సంపూర్ణ మద్య పాన నిషేధాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సబ్ స్టేషన్ నైట్ వాచ్‌మెన్ మృతి






**సిద్ధవటం - సూర్యవాస్తవం, జూలై 21:** సిద్ధవటం మండలం కడప - చెన్నై రహదారిలోని పెద్దపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో సబ్ స్టేషన్ నైట్ వాచ్మెన్ గా పనిచేసే నారపురెడ్డి రామచంద్రా రెడ్డి (55) మృతి చెందాడు. స్థానికులు, పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని చాముండీశ్వరి పేటకు చెందిన నారపురెడ్డి రామచంద్రా రెడ్డి పెద్దపల్లి విద్యుత్ సబ్ స్టేషన్లో నైట్ వాచ్మెన్ గా విధులు ఇంటి నుంచి బయలుదేరారు. పెద్దపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా రోడ్డు దాటుకుంటుండగా తిరుపతి నుంచి కడపకు వెళు న్న ఎలక్ట్రికల్ బస్సు ఢీకుంది. కింద పడిపోయిన రామచంద్రా రెడ్డి బస్సు వెనుక టైర్లు అతని తలపై ఎక్కడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బస్సు డ్రైవర్ బస్సును ఆపకుండా తప్పించుకునే ప్రయత్నం చేయగా సిద్దవటం మండల శివారులోని జేఎంజే కళాశాల వద్ద నున్న అటవీశాఖ చెక్ పోస్టు వద్ద బస్సును నిలబెట్టి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహం కాగా, కుమారుడు అట్లూరు విద్యుత్ సబ్ స్టేషన్లో ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారిస్తున్నారు. ఈ మేరకు మృతదేహాన్ని కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్యాపిలి - సూర్య వాస్తవం, జూలై 21:** రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి, మరొకరికి గాయాలైన సంఘటన సోమవారం ప్యాపిలి పట్టణంలో చోటుచేసుకుంది. ప్యాపిలి పోలీసులు తెలిపిన వివరాల మేరకు బాలుర ఉన్నత పాఠశాల వైపు నుండి ద్విచక్ర వాహనంపై ప్రసాద్, సుధాకర్ అనే వ్యక్తులు ప్రధాన రహదారిలోకి తిరుగుతుండగా గుత్తి ఆర్టీసీ డిపోకు చెందిన బస్సు ఢీకొనడంతో ప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందారు. సుధాకర్ కు గాయాలవ్వడంతో మెరుగైన వైద్యం కోసం డోన్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య లత, ఒక కొడుకు, ఒక కుమార్తె ఉన్నారని, మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ప్యాపిలి ఎస్ఐ మధుసూదన్ తెలిపారు.

## రామాంజనేయులు మృతి పార్టీకి తీరని లోటు



**ప్యాపిలి - సూర్య వాస్తవం, జూలై 21:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కలచెట్ల గ్రామ మాజీ సర్పంచ్ రామాంజనేయులు అనారోగ్య కారణాలతో ఆదివారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి సీనియర్ నాయకులు లక్ష్మీ నారాయణ యాదవ్,మాజీ ఎంపీపీ తొప్పెల శ్రీనివాసులు,మాజీ ఎంపీటీసీ రామ్మోహన్ యాదవ్, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ నడిగడ్డ నాగేంద్ర,కొమ్మేమర్రి వెంకట రాముడు, కలచెట్ల ప్రసాద్ తదితరులు సోమవారం మృతుడి నివాసానికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మృతుడి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. రామాంజనేయులు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

## మిథున్ రెడ్డిపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయడం దారుణం

**- వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఎకుల రాజేశ్వరి రెడ్డి**



**కడప - సూర్యవాస్తవం జూలై, 21:** కూటమి ప్రభుత్వం మిథున్ రెడ్డిపై తప్పుడు కేసు పెట్టి అరెస్ట్ చేయడం దారుణమని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఎకుల రాజేశ్వరి రెడ్డి ఆరోపించారు. కడప వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి ఎకుల రాజేశ్వరి రెడ్డి, మహిళా నాయకుల విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన రాజ్యమేలుతోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై తప్పుడు కేసులు నమోదు చేసి జైలుకు పంపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలానే చేస్తూ పోతే రాబోవు రోజుల్లో వాళ్లు కూడా ఇప్పటి నుంచే జైలు సిద్ధం చేసుకోవాలని హెచ్చరించారు. ప్రజలు కూటమి ప్రభుత్వానికి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రతిపక్ష పార్టీలపై తప్పుడు కేసులతో వేధిస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన హామీల నెరవేర్చక ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని ఉద్దేశంతో డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు. ప్రభుత్వ వేదింపులు తాళలేక ఐపీఎస్ అధికారి సిద్దార్థ కౌశిల్ వాలంటరీ రిటైర్మెంట్ ప్రకటించడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. ఎంపీ మిథున్ రెడ్డికి లిక్కర్ స్కామ్ కు ఏ సంబంధం ఉందని అరెస్ట్ చేశారని ఆమె ప్రశ్నించారు.

## గుత్తి యాదవ్ సంఘం అధ్యక్షుడిగా టి.శ్రీనివాసులు



**గుత్తి- సూర్య వాస్తవం, జూలై 21:** గుత్తి శ్రీకృష్ణ ఆశీస్సులతో గుత్తి మండలం యాదవ్ సంఘం నాపై న నమ్మకం వుంచి నాకు యాదవ్ సంఘం ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నందుకు ముందుగా గుత్తి మండ లంలోని యాదవ్ కుటుంబ స భ్యులందరికీ నేను ప్రత్యేక అభి నందనలు తెలియజేస్తున్నాను. మేము ఎంతో కృషితో పట్టుదల తో గుడి అయితే నిర్మాణం జరి గింది శ్రీకృష్ణ అలయ కమిటీ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయడం జరిగిం ది.మన ఎంపీ,ఎమ్మెల్యే సహకా రంతో ఫండ్స్ తెప్పించి ఫంక్షన్ హా ల్ స్టార్ట్ చేస్తాము. అనుకుంటు న్నాము.యాదవ్ సంఘం పెద్దలు చాలామంది నా వెన్నంటే ఉండి ఆలయ కమిటీ వారు ఫంక్షన్ హా ల్ రెండు మూడు సంవత్సరాల్లో నిర్వహిస్తామన్నారు.పేద మధ్య తరగతి వారు ఇబ్బంది పడే వాళ్ల కు ఆర్థిక సహాయ సహకారాలు లై న్స్ క్లబ్ ద్వారా డిస్ట్రిక్ట్ చైర్మన్ గా ఉన్నందుకు సహయ సహాకారాలు అందిస్తామని,యాదవ్ కులం లో ఉద్యోగ పరంగా ఆర్థిక పరంగా అందర్నీ పైకి లాక్కొస్తానని నావం తు కృషి చేస్తానని గుత్తి మండల యాదవ్ సంఘం అభివృద్ధికి త మ వంతు కృషి చేస్తామని తెలి యజేస్తున్నాను.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )